بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّ اَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

# బదర్

తెలుగు వార పత్రిక

Weekly BADAR Qadian Telugu

సంపుటి 5

సంచిక 17

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

**23 ఏప్రిల్ 2020, 29 షఃబాన్ 1441, హి.ఖ, 23 షహాదత్ 1399, హి.శ.**

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ وَبَارِكْ لَنَا فِیْ عُمُرِہٖ وَاَمْرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

رَبَّنَاۤ اِنَّکَ مَنۡ تُدۡخِلِ النَّارَ فَقَدۡ اَخۡزَیۡتَہٗ ؕ وَمَا لِلظّٰلِمِیۡنَ مِنۡ اَنۡصَارٍ ○ (آل عمران:193)

" ఓ మా ప్రభువు! నీచే అగ్నిలో పడువాడు నిశ్చయముగా నీ చే అవమానితుడు. దుష్కృతులకు సహాయకు లెవ్వరును ఉండరు."

(ఆలే ఇమ్రాన్: 193).

**అనుచరుల ఆదర్శప్రాయమైన నడవడిక, వారిలో కల్గిన మార్పు ప్రజలను మంత్ర ముగ్ధులను చేసినంతగా అద్భుతాలు కూడ అంతటి ప్రభావితులని చేయలేదు అనునదే నా నమ్మకం.**

**ఆ స్వచ్ఛమైన సిద్ధాంతాలపై స్థిరముగా ఉండుటకు మరియు నీతి వంతమైన ఆచరణలను ఆచరించు భాగ్యము లభించుటకై.... దుఆలు చేయండి.**

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

### అక్రమా యొక్క ఆదర్శప్రాయమైన నడవడిక:

అక్రమాను గూర్చి మీరు వినే ఉంటారు. ఉహద్ యుద్ధంలో కష్టాన్ని సృష్టించినది ఇతడే. అతని తండ్రి పేరు అబూ జహల్. కాని అనుచరుల నడవడిక చివరికి అతనిని తల దించుకునేలా చేసింది. అనుచరుల ఆదర్శప్రాయమైన నడవడిక, వారిలో కల్గిన మార్పు ప్రజలను మంత్ర ముగ్ధులను చేసినంతగా అద్భుతాలు కూడ అంతటి ప్రభావితులని చేయలేదు అనునదే నా నమ్మకం. మా పిన్నాన పిల్లలు ఏ స్థాయి నుండి ఎంత గొప్ప స్థాయికి చేరుకున్నారో అని ప్రజలు ఆశ్చర్యపోయారు. చివరికి వారే తమను తాము మోసగించుకుంటున్నామని తెలుసుకున్నారు. అక్రమా ఒక సందర్భములో స్వయముగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంపై దాడి చేశాడు. మరొక సమయంలో శత్రువు సైన్యాన్ని చెల్లా చెదురు చేశాడు. మొత్తానికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి కాలంలో అనుచరులు చూపిన ఆదర్శప్రాయమైన నడవడిక వలన మనం నేడు ఎంతో గర్వముగా ఆ నడవడికను ఆధారాలుగా, సంకేతాలుగా ఉదాహరణల నిస్తున్నాము. కావున అక్రమా నడవడికనే చూడండి. అవిశ్వాస కాలంలో అవిశ్వాసం, క్రోదము వంటి దుర్గుణాలను తనలో పెంచుకున్నాడు. అవకాశం లభించినచో ఇస్లాంను ప్రపంచములో కనిపించని విధముగా నాశనం చేయాలని భావించాడు. కాని దేవుని అనుగ్రహము అతనికి చేరువైనప్పుడు, అతడు ఇస్లాంను స్వీకరించి పుణ్యాతుడైనప్పుడు అతనిలో క్రోదము, ద్వేషము వంటి దుర్గుణాలు మచ్చుకు కూడ కనిపించలేదు. పైగా విశాల దృక్పథం, విధేయతను ఏర్పర్చుకున్నాడు. అలా అతని విధేయత ఇస్లాం కొరకు ఒక నిదర్శనముగా నిలిచింది. ఇస్లాం సత్యత కొరకు ఒక సాక్ష్యముగా నిలిచింది. ఒక సందర్భములో అవిశ్వాసులతో యుద్ధం జరిగింది. అక్రమా ముసల్మానుల సైన్యానికి నాయకత్వం వహిస్తున్నాడు. శత్రువులు చాలా బలప్రయోగం చేశారు. పరిస్థితి ఎంతగా క్షీణించిందనగా, ఇస్లామీయ సైన్యం ఓటమికి దగ్గరిలో ఉంది. అక్రమాూ స్థితిని చూసి గుర్రాన్ని దిగి క్రిందికి వచ్చెను. మీరెందుకు గుర్రాన్ని దిగుచున్నారని తోటి సైనికులు అక్రమాను ప్రశ్నించారు. బహుశా అటు ఇటు పరుగెత్త వలసి వచ్చినప్పుడు గుర్రము సహాయముగా ఉండును కదా! అని సలహా ఇచ్చారు. అందుకు అక్రమా ఇట్లనెను. నాకు ఇప్పుడు దేవుని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో నేను యుద్ధము చేసిన ఆ కాలం గుర్తుకు వచ్చింది. కావున ప్రాణాలు అర్పించైన నేను చేసిన పాపానికి ప్రయాశ్చిత్తం చేసుకోవాలను కుంటున్నాను. అక్రమా వ్యక్తిత్వం ఏ స్థాయి నుండి ఎంత గొప్ప స్థాయికి చేరుకుందో ఇప్పుడు చూడండి. అలా అతడు పదే పదే సద్గుణవంతుడిగా కీర్తించబడ్డాడు. కావున దేవుని ప్రీతిని తమలో అలవర్చుకున్న వారికే దేవుని సమ్మతి లభిస్తుందనే విషయాన్ని గుర్తుంచుకోండి. అల్లాహ్ తాలా వారిని అనేక చోట్ల రజియల్లాహ్ అన్హుం అనే బిరుదుతో సత్కరించడం జరిగింది. కావున ప్రతి ఒక్కరు ఆయా సద్గుణాలను అలవర్చుకోవాలనే నేను మీకు ఉపదేశిస్తున్నాను.

### స్వచ్ఛమైన సిద్ధాంతాలు నీతి వంతమైన ఆచరణలు:

పైన పేర్కొనబడిన అంశాలనే గాకుండా మరో రెండు అంశాలను కూడ ఒక సత్యవంతుడు, స్వభిమానుడు దృష్టియందుంచుకోవలెను. వాటిలో ఒకటి స్వచ్ఛమైన సిద్ధాంతాలు. అల్లాహ్ తాలా యొక్క అద్భుతమైన అనుగ్రహమేమనగా, మనం ఎలాంటి కష్టాలు, ఇబ్బందులు ఎదుర్కొకుండానే అతడు తన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా సంపూర్ణమైన, స్వచ్ఛమైన సిద్ధాంతాలు గల మార్గాన్ని మనకు చూపినాడు. నేటి కాలంలో మీకు చూపించిన ఆ మార్గంను గూర్చి అనేక ఖండాల ప్రజలు అజ్ఞానంలోనే ఉన్నారు. కావున దేవుని యొక్క ఆ అనుగ్రహాలకు, బహుమానలకు కృతజ్ఞతలు తెలుపండి. ఆ కృతజ్ఞత ఏ విధముగా తెలుపవలెననగా, స్వచ్ఛమైన సిద్ధాంతాల తరువాత రెండవ భాగంలో వచ్చునట్టి నీతివంతమైన ఆచరణలను మనస్పూర్తిగా ఆచరించి చూపండి. పైగా ఆ స్వచ్ఛమైన సిద్ధాంతాలపై స్థిరముగా ఉండుటకు మరియు నీతి వంతమైన ఆచరణలను ఆచరించు భాగ్యము లభించుటకై మీ ఆచరణ విధానంతో సహాయం కొరకు దుఆలు చేయండి. (మల్ఫూజాత్ 1, పుట 124-125,ఖాదియాన్ 2018).

### ఖాదియాన్ దారుల్ అమాన్‌లో ఉపశాఖల వార్షిక సమావేశాల నిర్వాహణ:

**సయ్యదినా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ కరుణతో భారతదేశపు ఉపశాఖల (అన్సారుల్లాహ్, ఖుద్దాముల్ అహ్మదియ్య, లజ్నా ఇమాఅల్లాహ్) వార్షిక ఇజ్తిమాల కొరకు 16,17,18 అక్టోబర్, 2020 తేది (శుక్రవారం, శనివారం, ఆదివారం)లను అనుమతించ్చారు.**

**కావున ఉపశాఖలకు చెందిన సభ్యులు మరియు సభ్యురాల్లందరు ఖాదియాన్ దారుల్ అమాన్‌లోని ఆధ్యాత్మిక వాతవరణంలో నిర్వహించే ఈ వార్షిక సమావేశంలో పాల్గొనుటకు నేటి నుండే దుఆలు చేస్తూ సంకల్పంతో సన్నహాలు ప్రారంభించగలరు. ఈ సమావేశములు శిక్షణకు ఎంతో ఉపయోగపడును.**

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**ప్రతి అహ్మదీయుడి ముఖము చాటున అహ్మదియ్యత్, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం మరియు ఇస్లాం యొక్క గౌరవ మర్యాధలు దాగి ఉన్నాయనే విషయాన్ని గుర్తుంచుకోండి.**

**ఈ మూడు రోజులలో మనం ప్రాపంచిక ప్రేమను విడనాడి, అల్లాహ్ మరియు అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రేమకు ప్రాధాన్యత నివ్వాలి. ఆపై తమ సృష్టికర్తను పొందుటకు ప్రయత్నించు కోవాలి. అందుకే ఈ జల్సాలో పాల్గొను ప్రతి ఒక్కరు వారు స్త్రీలైనను, పురుషులైనను దేవుని ప్రీతిని పొందడమే జల్సా ఉద్దేశమనే విషయాన్ని అర్థం చేసుకోవాలి.**

**మీరు జల్సాలో పాల్గొని ధార్మితలో అభివృద్ధి చెందుటకు ప్రయత్నించాలి. ఉత్తమ సద్గుణాలను ప్రదర్శిస్తూ ఇతరుల హక్కులను చెల్లించుటకు ప్రయత్నించాలి. ఒకవేళ ఇలాంటి ఆలోచనలే లేనిచో జల్సాలో పాల్గొనడం కూడ నిరుపయోగమేనని తెలుసుకోవాలి.**

---

**తంజానియా వార్షిక బహిరంగ సభ 27,28,29 సెప్టెంబర్ 2019 తేదిలలో నిర్వహిస్తున్న సందర్భమును పురస్కరించుకొని సయ్యదినా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి ప్రత్యేక సందేశము.**

---

**(15 అక్టోబర్ 2019 నాటి అల్ ఫజల్ ఇంటర్నేషనల్ వార పత్రిక సహకారంతో)**

بسم اللہ الرحمٰن الرحیم

نحمدہ ونصلی علی رسولہ الکریم وعلی عبدہ المسیح الموعود

خدا کے فضل اور رحم کے ساتھ

ھو النّاصر

ప్రియమైన తంజానియా జమాఅత్ సభ్యులందరికి.......

అస్సలాము అలైకుం వరహ్మతుల్లాహి వబర్కాతహు.

మీరు మీ జల్సా సాలానను 27,28,29 సెప్టెంబర్ 2019వ తేదిలలో నిర్వహిస్తున్నారని తెలిసి నేను ఆనందిస్తున్నాను. మీ జల్సాకు గొప్ప విజయాన్ని చేకూర్చాలని, జల్సాలో పాల్గొను వారందరు ఆధ్యాత్మిక శుభములను పొందుతూ మంచిలో, సత్కార్యములలో మరియు నిష్టాపరతలో అభివృద్ధి చెందాలని ఈ సందర్భముగా నేను అల్లాహ్ తాలా తో దుఆ చేయుచున్నాను.

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి బైఅత్ పరంపరలో పాల్గొన్న తరువాత అల్లాహ్ తాలా మనకు అనుగ్రహించిన వరాలు మరియు శుభాలలో ఒక గొప్ప అనుగ్రహముగా ఈ సమావేశం. దీనికే మనం జల్సా సాలానా అని నామకరణం చేసుకుంటాము. ఈ సమావేశం ద్వారా మనం మన ఆధ్యాత్మిక, గుణగణాల ప్రామాణికతను పెంచుకొంటూ, తమ హృదయాలను పవిత్రం చేసుకుంటూ, తమ విజ్ఞానాన్ని పెంచుకుంటూ, దేవుని హక్కులను అతని దాసుల హక్కులను చెల్లించుకొను ఒక అద్భుత అవకాశం మనకు లభిస్తుంది. అప్పుడే మనం మన నిష్టాపరతలో ప్రగతిని సాధించగలము.

ఈ మూడు రోజులలో మనం ప్రాపంచిక ప్రేమను విడనాడి, అల్లాహ్ మరియు అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రేమకు ప్రాధాన్యత నివ్వాలి. ఆపై తమ సృష్టికర్తను పొందుటకు ప్రయత్నించు కోవాలి. అందుకే ఈ జల్సాలో పాల్గొను ప్రతి ఒక్కరు వారు స్త్రీలైనను, పురుషులైనను దేవుని ప్రీతిని పొందడమే జల్సా ఉద్దేశమనే విషయాన్ని అర్థం చేసుకోవాలి. ఇంతటి స్వచ్ఛమైన సంకల్పముతోనే జల్సాలో కూడ పాల్గొనాలి. మీరు జల్సాలో పాల్గొని ధార్మితలో అభివృద్ధి చెందుటకు ప్రయత్నించాలి. ఉత్తమ సద్గుణాలను ప్రదర్శిస్తూ ఇతరుల హక్కులను చెల్లించుటకు ప్రయత్నించాలి. ఒకవేళ ఇలాంటి ఆలోచనలే లేనిచో జల్సాలో పాల్గొనడం కూడ నిరుపయోగమేనని తెలుసుకోవాలి.

అల్లాహ్ తాలా దయానుగ్రహాల వలన అహ్మదీయులకు సత్ప్రవర్తనలు ప్రదర్శింప జేయుటకు, సత్కార్యములను ఆచరింపజేయుట వైపు ప్రత్యేక శ్రద్ధను కల్పించుటకై ప్రపంచములోని అనేక ప్రాంతాలలో ఈ జల్సాలను నిర్వహించడం జరుగుతుంది. ఒక ప్రత్యేకమైన ఆధ్యాత్మిక వాతవరణంను ఏర్పాటు చేయడం జరుగుతుంది. తద్వారా మన ప్రతి ఆచరణ ద్వారా దేవుని ప్రీతి బహిర్గతం కావాలని ఆశిస్తుంటాము. ఈ లక్ష్య సాధన గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఈ విధముగా తెల్పినారు.

" గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, ఎవరిని గూర్చి అయితే అల్లాహ్ తాలాయే స్వయముగా

**లా తుల్ హీహిం తిజారతున్ వలా బయిఉన్ అన్ జికిరిల్లాహి**

అనగా వ్యాపారము గాని, క్రయ విక్రయాలు గాని అల్లాహ్ స్మరణ నుండి దూరం చేయబడని వారు (అన్నూర్: 38) అని తెలిపినాడో వారే అల్లాహ్ తాలా యొక్క ప్రత్యేక దాసులు అనబడుతారు. అందుకే అల్లాహ్ తాలాను ఎక్కువగా స్మరించుకొనండి. జల్సా కార్యక్రమాలు కొనసాగుచున్న సమయంలో, విరామం లభించిన సమయంలో, రాత్రి వేళలో అధికముగా దుఆలు చేయగలరు. ఒక దృఢ ప్రతిజ్ఞను చేయుము. " ఓ అల్లాహ్! మేము సత్సంకల్పముతో ఈ జల్సాలో పాల్గొంటున్నాము. కేవలం నీ ప్రత్యేకమైన సహాయ సహకారాలతోనే ఈ జల్సాల నిర్వాహణ కొనసాగుతుంది. మేము నీ ప్రీతిని పొందుటకు, ఎక్కువగా నిన్ను స్మరించుటకు, నీ ప్రేమాభిమానాలను పొందుటకు ఈ జల్సాలో పాల్గొంటున్నాము. నీవు ఈ జల్సాతో అనుసంధానం చేసిన శుభములన్నింటిని మాకు ప్రసాధించుము. నీవు ఆశించిన మేరకు మాలో ఒక ప్రత్యేక మార్పును కల్గించుము. ఏ లక్ష్యము కొరకైతే నీవు హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి శిష్యుడిని ఈ ప్రపంచంలో అవతరింపజేశావో ఆ లక్ష్యమును కూడ పూర్తి చేయుము. తద్వారా మేము స్వచ్ఛమైన మనస్సుతో వారి బైఅత్ ప్రతిజ్ఞలో పాల్గొనునట్లు చేయుము. "

ఈ మూడు రోజుల జల్సా తరువాత మరల మీరు ప్రాపంచిక కార్యకలాపాల వైపు మరలుదురు. కావున ధర్మమునకు ప్రాపంచికతపై ప్రాధాన్యత నిచ్చినప్పుడే మనం జల్సాలో పాల్గొన్న లక్ష్యము పూర్తి గావించ బడుతుంది. ఎల్లవేళల ధర్మమునకే ప్రాధాన్యత నివ్వవలసి ఉంటుంది. ప్రతి అహ్మదీయుడి ముఖము చాటున అహ్మదియ్యత్, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం మరియు ఇస్లాం యొక్క గౌరవ మర్యాధలు దాగి ఉన్నాయనే విషయాన్ని గుర్తుంచుకోండి.

అల్లాహ్ తాలా మీ అందరికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి బోధనలపై ఆచరించు భాగ్యము కల్పించుగాకా!, మీ జల్సాను అసంఖ్యాక శుభములతో విజయవంతం చేయును గాకా!, మీ అందరిని జల్సా కార్యక్రమాల నుండి పూర్తి స్థాయిలో ప్రయోజనం పొందు భాగ్యమును కల్పించుగాకా!, అల్లాహ్ తాలా మీ అందరికి బైఅత్ యొక్క బాధ్యతలను నెరవేర్చు అవకాశంను కల్పించుగాకా!, మీరు జీవితాంతం ఖిలాఫతే అహ్మదియ్య పట్ల వినయ విధేయతలతో అనుసంధానమై ఉందురు గాకా!, మీ జీవితాలలో స్వచ్ఛమైన మార్పు చోటు చేసుకొనును గాకా!, మీ పుణ్య స్వభావం, ధార్మికత, ఇస్లాం మరియు మానవ జాతికి సేవలందించులో దోహదపడుగాకా! అల్లాహ్ తాలా మీ అందరిపై తన అనుగ్రహాన్ని చూపుగాకా! (ఆమీన్).

వస్సలాం,
మీ అభిమాన ఖలీఫా.
సంతకం (మిర్జా మస్రూర్ అహ్మద్) .
మసీహ్ మౌవూద్ గారి ఐదవ ఉత్తరాధికారి.

# జుమా ప్రసంగము

మూడు రోజుల తరువాత మార్చి 23వ తేది వస్తుంది. ఈ రోజున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం బైఅత్ పరంపరను ప్రారంభించారు. ఆ విధముగా వారు అధికారికముగా అహ్మదియ్య జమాఅత్‌ను స్థాపించడం జరిగింది. కావున జమాఅత్ సభ్యులు ఆ రోజును మసీహ్ మౌవూద్ దినోత్సవంగా జరుపుకుంటారు. ఆ రోజును పురస్కరించుకొని సభలు, సమావేశాలను నిర్వహిస్తుంటారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రకటనలను గూర్చి, వారి అవతరణల ఉద్దేశములను గూర్చి ఉపన్యాసాలు చేస్తుంటారు.

"నేను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై దరూద్ పంపుతాను. వారి కొరకే అల్లాహ్ తాలా ఈ పరంపరను ప్రారంభించాడు. వారి అనుగ్రహములు, శుభముల ఫలితముగానే ఈ సహాయ సహకారముల లభించుచున్నవి. నేను ఎంతో స్పష్టముగా తెల్పుచున్నాను. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అడుగుజాడలో నడవకుండా, వారిని అనుసరించకుండా ఏ మానవుడు కూడ ఆధ్యాత్మిక అనుగ్రహాన్ని, ఔదార్యమును పొందలేరనునదే నా సిద్ధాంతము, నాధర్మము."

నేటి కాలంలో నేను కేవలం ముసల్మానుల సంస్కరణ కొరకే అల్లాహ్ తాలా నుండి అవతరింప బడలేదు. నేను ముసల్మానులతో పాటు హైందువులు, క్రైస్తవులు వంటి మూడు మతాల వారి సంస్కరణ కోసం అవతరించబడ్డాను. అల్లాహ్ తాలా నన్ను ఏ విధముగానైతే ముసల్మానులకు, క్రైస్తవుల కొరకు వాగ్దాత మసీహ్‌గా అవతరింపజేసెనో అదే విధముగా నన్ను హైందవుల కొరకు కూడ ఒక అవతారునిగా పంపడం జరిగింది.

క్రైస్తవులు 1900ల సంవత్సరాల నుండి ఏసు దేవుడనే ప్రచారం చేస్తున్నారు. నేటికి వారి ధర్మము వృద్ధి చెందుతూనే ఉంది. ముసల్మానులు వారికి ఇంకా సహాకరిస్తూనే ఉన్నారు. ఏసు సజీవంగానే ఉన్నాడని, మీ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందినారనే సిద్ధాంతము వారికి అతి పెద్ద ఆయుధముగా సహకరిస్తుంది.

దేవునికి అతని దాసుల మధ్య ఏర్పడినటు వంటి ఆంతర్యాన్ని దూరం చేసి ప్రేమాభిమానలతో పాటు, స్వచ్ఛతను మరల స్థిరపర్చుటకు, ఆపై సత్య బోధనలను బోధిస్తూ ధార్మిక యుద్ధాలను అంతమొందింపజేసి సయోధ్యతను కుదుర్చుటకు, మరియు ప్రపంచానికి తెలియని ధార్మిక సత్యాలను బహిర్గతం చేసి, మనోవాంచల క్రింద అణిగిపోతున్నటువంటి ఆధ్యాత్మికతను మరల పునరుద్ధరింప జేయాలనే లక్ష్యముతోనే అల్లాహ్ నన్ను అవతరింపజేసెను.

పరిశుద్ధ హృదయము గలవారు ఎంతటి అదృష్టవంతులు, శుభ ప్రదులు. వారు అల్లాహ్ తాలా వైభవమును, మహాత్యపు బహిర్గతను ఆశించెదరు. ఎందుకనగా అల్లాహ్ తాలా వారికి ఇతరులపై ప్రాధాన్యత నిచ్చును. నా వ్యతిరేకుల, నా అనుచరుల మధ్య తుది తీర్పు అల్లాహ్‌యే వెలువరించును.

నేడు సుమారుగా 200లకు పై దేశాలలో వ్యాపించినటు వంటి అహ్మదియ్య జమాఅత్ అల్లాహ్ తాలా వారి సత్యమును ప్రపంచంపై బహిర్గతం చేస్తున్నాడని ప్రకటన చేస్తున్నారు. అల్లాహ్ తాలా మనలను కూడ వారి సందేశమును వ్యాపింపజేయు వారిలో భాగస్వాములుగా చేయును గాకా!, మన విశ్వాసాన్ని నమ్మకాన్ని పటిష్టం చేయును గాకా!, మన బాధ్యతలను నెరవేర్చు అదృష్టమును మనకు కల్పించుగాకా!.

నేడు వ్యాపిస్తునటువంటి కరోనా వైరస్ నుండి అల్లాహ్ తాలా మనందరిని కాపాడాలని దుఆ చేయవలెను. అల్లాహ్ తాలా ఈ ప్రపంచాన్ని ఈ వైరస్ భారి నుండి, దాని చెడు ప్రభావాల నుండి కాపాడుగాకా! అనారోగ్యమునకు గురైన వారికి త్వరగా సంపూర్ణ స్వస్థత కల్గించుగాకా!, అహ్మదీయులందరికి స్వస్థత చేకూర్చుతూ వారి విశ్వాసాన్ని, నమ్మకాన్ని పటిష్టం చేయుగాకా!. (ఆమీన్).

**సయ్యద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 20 మార్చి 2020 ( 20 అమాన్ 1399 హి.ష) తేదీన మస్జిద్ ముబారక్, ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُوْلُهُ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔

صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

మూడు రోజుల తరువాత మార్చి 23వ తేది వస్తుంది. ఈ రోజున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం బైఅత్ పరంపరను ప్రారంభించారు. ఆ విధముగా వారు అధికారికముగా అహ్మదియ్య జమాఅత్‌ను స్థాపించడం జరిగింది. కావున జమాఅత్ సభ్యులు ఆ రోజును మసీహ్ మౌవూద్ దినోత్సవంగా జరుపుకుంటారు. ఆ రోజును పురస్కరించుకొని సభలు, సమావేశాలను నిర్వహిస్తుంటారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రకటనలను గూర్చి, వారి అవతరణల ఉద్దేశములను గూర్చి ఉపన్యాసాలు చేస్తుంటారు. కావున ఆ రోజుకు ఇంకా మూడు రోజుల సమయం గలదు. కాని తదుపరి వచ్చే జుమా వరకు ఆ రోజు గడిచిపోవును. కావున నేను ఈ రోజే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పదాలలోనే వారి కొన్ని ఉపదేశములను మీ ముందు చదువి వినిపించెదను.

ఈ సంవత్సరం బహుశా అన్ని దేశాలలో, అన్ని ప్రాంతాలలో వైరస్ వ్యాప్తి చెందడం వలన జల్సాలు నిర్వహించక పోవచ్చును. కావున నా జుమా ప్రసంగం కాకుండా ఎం.టి.ఏ లో ఈ రోజును పురస్కరించుకొని కార్యక్రమాలను ప్రసారం చేయడం జరుగుతుంది. వాటిని అహ్మదీయులందరు తమ పిల్లలతో సహా తమ తమ గృహాలలో కూర్చొని చూచుటకు ప్రయత్నించవలెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి శిష్యరికంలో, వారి (స) కర్తవ్య నిర్వాహణను చేపట్టుచూ, వారి(స) ధర్మమును ప్రపంచమంతట వ్యాపింపజేయుట కొరకే అవతరించబడ్డారు. కావున ఒక చోట వారు (అ) ఇట్లు తెల్పిరి.

"నేను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై దరూద్ పంపుతాను. వారి కొరకే అల్లాహ్ తాలా ఈ పరంపరను ప్రారంభించాడు. వారి అనుగ్రహములు, శుభముల ఫలితముగానే ఈ సహాయ సహకారముల లభించుచున్నవి." మరల వారిట్లు తెల్పినారు: "నేను ఎంతో స్పష్టముగా తెల్పుచున్నాను. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అడుగుజాడలో నడవకుండా, వారిని అనుసరించకుండా ఏ మానవుడు కూడ ఆధ్యాత్మిక అనుగ్రహాన్ని, ఔదార్యమును పొందలేరనునదే నా సిద్ధాంతము, నాధర్మము."

(లెక్చర్ లుధియాన, రూహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 267)

వారు (అ) ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నుండి ఆధ్యాత్మిక అనుగ్రహము, ఔదార్యమును పొందినందు వలనే అల్లాహ్ తాలా వారిని ప్రపంచ సంస్కరణ కోసం అవతరింపజేసెను. ఇస్లాం వైభమును, ఘనతను మరల ప్రపంచములో స్థిరపర్చుట కోసం అవతరింప జేసెను. కావున ఈ విషయమునే మరొక చోట తెల్పుచూ వారిట్లనిరి:

" వ అర్సల్ని రబ్బి లి ఇస్లాహి ఖల్ఖిహి" అనగా ప్రాణులను సంస్కరించుట కొరకు అల్లాహ్ తాలా నన్ను అవతరింపజేసెను. (ఏజాజే

అహ్మదీ, నుజూలే మసీహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 178)

మరల తమ అవతరణ ముఖ్య ఉద్దేశమును గూర్చి తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పిరి:

"నేను ఈ విషయాన్ని పదే పదే ప్రస్తావించెదను. ఈ విషయాన్ని ప్రకటించుట కుండా నేను ఉండలేను. సమయస్ఫూర్తిగా ప్రాణుల సంస్కరణ కోసం పంపబడిన వాడిని నేనే. తద్వారా ధార్మిక విశిష్టతను మరల ప్రజల హృదయాలలో స్థిరపర్చెదను. దైవంతో సంభాషించు మూసా ప్రవక్త తరువాత పంపబడిన ఒక ప్రవక్త వలే నేను కూడ పంపబడ్డాను. ఆ పరిశుద్ధుని ఆత్మ హిరోదేస్ అధికారంలో చాలా క్షోభను అనుభవించి చివరికి ఆకాశం వైపు తీసుకోబడింది." (ఫతహ్ ఇస్లాం, రూహాని ఖజాయిన్ సంపుటి 3, పుట 7-8)

మరల ఏ మసీహ్ మౌవూద్ అవతరణను గూర్చి ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి చేయడం జరిగిందో, అతడు తన సమయం ప్రకారమే అవతరించారని తెల్పుచూ మరల వారు ఇట్లనిరి:

"ఓ సోదరులారా! దేవుని కొరకు మీరు ఎవరిని బలవంతం చేయకండి. నేను తెల్పుచున్న విషయాలను అర్థం చేసుకోవడంలో మీరు పొరపాటు పడవచ్చును. ఒకవేళ మీరు ముందు నుండే సన్మార్గంలో ఉన్నచో నేను అవతరించ వలసిన అవసరమే ఉండేది కాదు. ఈ సమాజ సంస్కరణ కోసం మరియమ్మ కుమారుడిగా వచ్చానని నేను ఎన్నో సార్లు తెలిపాను. పైగా మరియమ్మ కుమారుడైన హజ్రత్ మసీహ్ యూదుల సంస్కరణ కోసం అవతరించినట్లే నేను కూడ అవతరించాను. ఈ కారణం చేతనే నేను వారితో పోల్చబడ్డాను. నాకు కూడ వారికి అప్పగించిన కర్తవ్యమును, ఆ విధానమునే అనుసరించమని ఆదేశించడమైనది. మసీహ్ అవతరించి యూదుల అనేక తప్పిదాలను, నిరాధారమైన నమ్మకాలను దూరం చేసెను. వాటిలో ఒక తప్పిదమేమనగా, నేటి కాలంలో మరియమ్మ కుమారుడైన ఏసు ప్రవక్త రెండవ రాక కోసం ముసల్మానులు ఎదురు చూస్తున్న విధముగానే ఆనాడు కూడ యూదులు ఏలియా ప్రవక్త రెండవ రాక కోసం ప్రపంచములో ఎదురు చూడసాగిరి. కాని ఆ సమయంలో ఏసుక్రీస్తు ఏలియా ప్రవక్త ఇకపై ఆకాశం నుండి అవతరించడు, జకరియ్యా కుమారుడైన యహ్యానే ఏలియాకు ప్రతిరూపం. కావున వారిని స్వీకరించు వారు స్వీకరించవచ్చునని వారిలో ఉన్నటు వంటి ఆ తప్పుడు నమ్మకాన్ని దూరం చేసెను. ఆపై యూదులతో వారు నాస్తికుడని, దైవ గ్రంథాల తిరస్కరుడని దూషించబడ్డారు. కాని వారు సత్యాన్ని మాత్రం ప్రకటించినారు. ఇదే పరిస్థితి వారిని పోలిన వారిదై యుండును. హజ్రత్ మసీహ్‌కు లభించినట్లే వీరికి కూడ నాస్తికుడనే బిరుధు నివ్వడం జరిగింది. ఇది ఒక గొప్ప పోలిక కాదా?." (ఇజలే అవ్‌హామ్ రెండవ భాగం, రూహాని ఖజాయిన్ సంపుటి 3, పుట 394).

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కేవలం ముసల్మానులకే కాకుండా అన్ని జాతుల వారికి, అన్ని మతాల వారికి కూడ తమ అవతరణ ఉద్దేశమును, ప్రాముఖ్యతను గూర్చి తెలుపడం జరిగింది. కావున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విషయాన్ని ఒక చోట ఈ విధముగా తెల్పినారు:

"మరల స్పష్టముగా తెలియజేయునదేమనగా నేటి కాలంలో నేను కేవలం ముసల్మానుల సంస్కరణ కొరకే అల్లాహ్ తాలా నుండి అవతరింప బడలేదు. నేను ముసల్మానులతో పాటు హైందవులు, క్రైస్తవులు వంటి మూడు మతాల వారి సంస్కరణ కోసం అవతరించబడ్డాను. అల్లాహ్ తాలా నన్ను ఏ విధముగానైతే ముసల్మానులకు, క్రైస్తవుల కొరకు వాగ్దాత మసీహ్‌గా అవతరింపజేసెనో అదే విధముగా నన్ను హైందవుల కొరకు కూడ ఒక అవతారునిగా పంపడం జరిగింది. కావున భూమండలంపై పేర్కొని పోయినా పాపాలను కడుగుటకు వచ్చిన మరియమ్మ కుమారుడైన ఏసు రూపంతో పాటు హైందవ ధర్మములో అవతరించిన అవతారులందరిలో గొప్పవాడిగా చెప్పుకునే రాజా కృష్ణుడి రూపంలో కూడ అవతరించానని నేను గత 20 సంవత్సరాలకు పై బడిగా ప్రకటిస్తూనే వస్తున్నాను. లేదా ఆధ్యాత్మిక పరంగా చూసినచో వాస్తవానికి నేను కూడ వారి ప్రతిరూపాన్నే అని చెప్పుకోవచ్చును. ఇది నా ఆలోచనలు, అంచనాలతో కూడిన వ్యవహారము కాదు. భూమ్యాకాశము లకు అధిపతి అయినా ఆ దేవుడే ఈ విషయాన్ని నాపై బహిర్గతం చేశాడు. కేవలం ఒక్కసారియే గాకుండా అనేకసార్లు నీవు హిందువుల కోసం కృష్ణుడివి, ముసల్మానులు మరియు క్రైస్తవుల కోసం వాగ్దాత మసీహ్ వని అతడు నాకు తెలుపడం జరిగింది. మూర్ఖపు ముసల్మానులు నా ఈ ప్రకటనను విన్న వెంటనే ఒక అవిశ్వాసుడి పేరును తన పేరుతో కలుపుకొని స్పష్టముగా మార్గభ్రష్టత్వ మును స్వీకరించాడని నా గురించి ప్రచారం చేయుదురనే విషయం కూడ నాకు తెలుసు. కాని ఇది దైవవాణి. దీనిని ప్రకటించకుండా నేను ఉండలేను. ఇంత పెద్ద భారి సంఖ్య ముందు నేను ప్రకటించడం ఇదే మొదటి సారి. ఎందుకనగా దేవుని వైపు నుండి అవతరించువారు ఎవరో హేళన చేస్తారని వారి హేళనకు బయపడరు. " (లెక్చర్ సియాల్‌కోట్, రూహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 228).

ఈ విషయాన్ని వారు లెక్చర్ సియాల్‌కోట్‌లో ప్రస్తావించారు. ఈ లెక్చర్‌ను వారు ఒక భారి సభలో ముసల్మాను మరియు హిందువుల ముందు చదివి వినిపించడం జరిగింది.

మరల తమ అవతరణ ప్రాముఖ్యతను గూర్చి ప్రస్తావించుతూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి:

"మానవులలో ఎవరైతే దేవుని ఆదేశాన్ని దిక్కరిస్తూంటారో వారు పాపాత్ముల పరిదిలోకి చేరుకుంటారు. ఒక సాధారణ పోలీస్ వ్యక్తి ఒక చిన్న ప్రభుత్వ ఆదేశాన్ని తీసుకొని వచ్చినప్పుడు దానిని పాటించని వారు దోషులుగా పరిగణించబడి, శిక్షించబడుతారు. నామమాత్ర ప్రభుత్వాలకే ఇంతటి అధికారమున్నచో సర్వాధికారములు గల అధికారి వైపు నుండి వచ్చి వారిని అగౌరవ పర్చినచో, లెక్కచేయక పోయినచో అల్లాహ్ తాలా ఆదేశాలను ఏ స్థాయిలో తిరస్కరించిన వారగుదురో ఆలోచించగలరు. అల్లాహ్ స్వాభిమానుడు. అతడు ఒక సమాలోచనతో, అవసరాన్ని దృష్టియందుంచుకొని ప్రజలను సన్మార్గం వైపు ఆహ్వానించుటకు ఒక విపత్కర శతాబ్ద ప్రారంభము నందు ఒకరిని అవతరింపజేసెను. అట్టి వ్యక్తి సూచనలను లెక్కచేయకపోవడం ఒక పెద్ద పాపముగా పరిగణించ బడుతుంది."

మరల వారిట్లు తెల్పినారు: "………. మానవుని విజ్ఞత దేవుని సమాలోచనలను పసిగట్టలేదు. దేవుని సమాలోచనల కంటే ఎక్కువ తెలుసుకున్నానని వాగ్దానం చేయు స్థాయి మానవుడికి ఎక్కడిది?. దేవుని సమాలోచనలు ఎల్లప్పుడు స్వచ్ఛముగా, స్పష్టముగా ఉండును." మరల వారిట్లు తెల్పిరి: "ఇస్లాం ధర్మమును ఏ ఒక్క వ్యక్తి వీడిన కూడ ఒక అలజడి ఉత్పన్నమయ్యేది." హుజూర్ (అ)వారి కాలంను గూర్చి తెల్పుచున్నారు. "కాని నేడు ఇస్లాంను ఎంతగా అణగత్రొక్కు చున్నారనగా ఒక లక్ష మంది ముసల్మానులు మార్గ భ్రష్టత్వమును ఎంచుకున్నారు." మరల వారిట్లు తెల్పుచున్నారు. "ఇస్లాం వంటి పవిత్రమైన, స్వచ్ఛమైన ధర్మముపై ఎంతగా దాడి చేయుచున్నారనగా, వేల సంఖ్యలో నుండి లక్షల సంఖ్య వరకు పుస్తకాలను ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను దూషిస్తూ ప్రచురించబడ్డాయి.






సంచికల దృష్ట్యా చూసినచో వాటి సంఖ్య కొన్ని కోట్లకు చేరుతుంది. ఇస్లాంకు వ్యతిరేకముగా ప్రచురించిన పుస్తకాలన్నింటిని ఒకచోట ప్రోగు చేసినచో ఒక పెద్ద పర్వతమును పోలినట్లు ఉండును. ఒక విధముగా చూసినచో ముసల్మానులకు ప్రాణాలే లేనట్లుగా, అందరు మృతి చెందినట్లుగా ఉన్నటు వంటి స్థితి నెలకొన్నది. ఈ సమయంలో కూడ ఒకవేళ దేవుడు కూడ మౌనాన్ని ప్రదర్శించినచో పరిస్థితి ఎలా ఉండును?. మానవుని వేల దాడుల కంటే దేవుని ఒక్క దాడి చాలా బలమైనది. ఆ ఒక్క దాడితోనే ధర్మము యొక్క గొప్పతనము ఎంతో ఉన్నత స్థాయికి చేరుతుంది. క్రైస్తవులు 1900ల సంవత్సరాల నుండి ఏసు దేవుడనే ప్రచారం చేస్తున్నారు. నేటికి వారి ధర్మము వృద్ధి చెందుతూనే ఉంది. ముసల్మానులు వారికి ఇంకా సహాకరిస్తూనే ఉన్నారు. ఏసు సజీవంగానే ఉన్నాడని, మీ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందినారనే సిద్ధాంతము వారికి అతి పెద్ద ఆయుధముగా సహకరిస్తుంది. " మరల వారిట్లనిరి. "లాహొూర్‌లో లార్డ్ బిషఫ్ ఒక పెద్ద సమూహంలో ఈ విషయాన్నే ప్రస్తావించాడు. ఏ ఒక్క ముసల్మానుడు కూడ వారికి సమాధానము ఇవ్వలేక పోయాడు. కాని మన జమాఅత్‌కు చెందిన ముఫ్తి ముహమ్మద్ సాధిఖ్ గారు అక్కడ ఉన్నందున వారు ముసల్మానుల వైపు నుండి ప్రాతినిధ్యంను వహిస్తూ ఖుర్ఆన్, హదీస్, చారిత్రాత్మకత మరియు ఇంజీల్ ద్వారా హజ్రత్ మసీహ్ మృతి చెందినాడని, మనప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సజీవంగా ఉన్నారని నిరూపించారు. ఎందుకనగా వారి నుండి అనుగ్రహమును పొంది అద్భుతాలను, మహిమలను ప్రదర్శించు వారు అన్ని కాలాలలో మనకు కనిపించెదరు. అందుకు వారు ఏమి సమాధానమును ఇవ్వలేక పోయారు." మరల వారిట్లనిరి: "......... నేను ఒకసారి లుధియానలో ఉన్నటు వంటి క్రైస్తవులకు ఒక ప్రకటన పంపినాను. మీకు మాకు అంతగా భేదాభిప్రాయాలు ఏమి లేవు. కేవలం ఒక చిన్న భేదాభిప్రాయమే గలదు. అదేమనగా ఏసు చనిపోయాడని, ఆకాశంనకు చేరుకోలేదని మీరు విశ్వసించండి. ఇందులో తప్పు ఏముంది? అని వ్రాసాను. అందుకు అతడు చాలా కోపోద్రిక్తుడై ఒకవేళ మేము ఏసు మరణించినాడని, ఆకాశంపైకి వెళ్ళలేదని విశ్వసించినచో ప్రపంచములో ఒక్క క్రైస్తవుడు కూడ మిగలడు అని సమాధానమిచ్చెను. "

మరల ఇట్లనిరి: "చూడండి దేవుడు వివేక వంతుడు, విజ్ఞానవంతుడు. శత్రువులు నాశనమయ్యే విధానాన్ని అతడు ఎంచుకొనెను. కాని ముసల్మానులు ఈ విషయంలోనే ఎందుకు మూర్ఖముగా వ్యవహరిస్తున్నారు?. ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహివసల్లం కంటే ఏసు క్రీస్తు గొప్పవాడా?. ఒకవేళ నాతో శత్రుత్వమున్నచో అందులో కూడ హద్దులు మీరకుము. పైగా ఇస్లాం ధర్మమునకు నష్టం వాటిల్లునట్టి చర్యలకు పాల్పడకుము. అల్లాహ్ తాలా ఎన్నడు కూడ నిరాధార విధానాన్ని ఎంచుకోడు. ఈ విధానాన్ని అనుసరించకుండా మీరు క్రైస్తవ ధర్మాన్ని ఓడించలేరు." (మల్ఫూజాత్ సంపుటి 8, పుట 174-175)

మరొక సందర్భములో హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పినారు:

" దేవునికి అతని దాసుల మధ్య ఏర్పడినటు వంటి ఆంతర్యాన్ని దూరం చేసి ప్రేమాభిమానలతో పాటు, స్వచ్ఛతను మరల స్థిరపర్చుటకు, ఆపై సత్య బోధనలను బోధిస్తూ ధార్మిక యుద్ధాలను అంతమొందింపజేసి సయోధ్యతను కుదుర్చుటకు, మరియు ప్రపంచానికి తెలియని ధార్మిక సత్యాలను బహిర్గతం చేసి, మనోవాంచల క్రింద అణిగిపోతున్నటువంటి ఆధ్యాత్మికతను మరల పునరుద్ధరింప జేయాలనే లక్ష్యముతోనే అల్లాహ్ నన్ను అవతరింపజేసెను. అదే విధముగా మానవునిలో ఉన్నటు వంటి దైవ శక్తులను దైవ ధ్యానం, దుఆల ద్వారా బయటికి తీసుకవచ్చి కేవలం మాటలతో కాకుండా ఆచరణాత్మకముగా వాటి వాస్తవికతను తెలియజేయుదును. అన్నింటిని మించి నిర్జీవ స్థితిలో ఉన్నటువంటి స్వచ్ఛమైన, ప్రకాశవంతమైన ఏకేశ్వర వాదమును అన్ని రకాల అన్యారాధన భావాల నుండి వైదొలగింపజేసి ఈ సమాజంలో మరల స్థిరపరిచెదను. ఇవన్నియు నా శక్తులతో నెరవేరవు. కేవలం భూమ్యాకాశములకు ప్రభువైన ఆ దేవుని శక్తుల ద్వారానే పూర్తి గావించబడును. ఒకవైపు అల్లాహ్ తాలా తన స్వహస్తాలతో నాకు శిక్షణనిస్తూ, తన సువార్తవాణుల ద్వారా నన్ను అనుగ్రహిస్తూ, ఇలాంటి సంస్కరణ కార్యక్రమాలను చేపట్టుటకు కావలసిన ఉత్సాహాన్ని నా మనస్సులో నింపుతున్నాడు. మరోవైపు నా బోధనలను స్వీకరించుటకు తగిన వ్యక్తులను అతడు సిద్ధము చేయడంను కూడ నేను చూస్తున్నాను. అల్లాహ్ తాలా నన్ను అవతారునిగా పంపిన నాటి నుండి ఈ ప్రపంచములో ఒక గొప్ప విప్లవాన్ని కూడ సృష్టించడంను నేను చూస్తూనే ఉన్నాను.(లెక్చర్ లాహొూర్, రూహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 180-181)

ఇది వారు లాహొూర్ చదువి వినిపించిన లెక్చర్. అల్లాహ్ తాలా తన కరుణా ప్రపూర్ణతను బహిర్గత పరుస్తూ, తన ప్రాణులను కాపాడుకొనుటకు తన వైపు నుండి దైవజనికులను, సంస్కర్తలను, ప్రత్యేక దాసులను అవతరింపజేస్తుంటాడు అనే విషయాన్ని తెలుపుచూ మరొక చోట వారిలా తెల్పినారు:

" అనాధిగా కొనసాగుతున్నటు ఆ వంటి సకల లోకాల సంరక్షకుడి సాంప్రదాయమేమనగా, ప్రపంచములో ఎలాంటి విపత్కర, సమస్యాత్మక వాతవరణం నెలకొన్నను కరుణామయుడైన దైవం దానిని తొలిగించుటకు ప్రయత్నించును. ఏ విధముగానైతే అనావృష్టి కల్గడం వలన అత్యంత దుర్లభమైన కరువు కాటకాలు ఏర్పాడి ప్రాణులు నిస్సహాయస్థితిలో తల్లడిల్లుచున్నచో, చివరికి కరుణామయుడైన ఆ దైవం వర్షాన్ని కురిపించును. అదే విధముగా అంటువ్యాధులు సోకి లక్షల మంది మరణిస్తున్న తరుణంలో ఏదేని మహత్కరమైన గాలిని వీచునట్లు చేయును, లేదా మందులను కనుగొనునట్లు చేయును. ఒకవేళ ఏ దుష్టుడి చేతిలోనైన ఏదేని జాతి దౌర్జన్యమునకు గురి అవుచున్నచో చివరికి ఎవరో ఒకరిని న్యాయ స్థాపన కొరకు, హక్కుల పరిరక్షణ కొరకు ఒక సంఘ సంస్కర్త ఉద్భవించును. కావున అదే విధానముగానే ప్రజలు దైవ మార్గమును మరిచి పోయినప్పుడు, ఏకేశ్వర ఆరాధనను విడనాడినప్పుడు దేవుడు తన వైపు నుండి ఒక దాసుడికి సంపూర్ణమైన దివ్యజ్ఞానంను ప్రసాదించి, తన సువార్త వాణులతో, సంభాషణలతో సత్కరించి ఆధమ్ సంతానమునకు మార్గదర్శనం చేయుటకు మరియు దారి తప్పిన వారిని సంస్కరించుటకు అవతరింప జేయును. ఇందులోని వాస్తవమేమనగా, సకల లోకాలకు స్థిరత్వం కల్పించునట్టి ఆ ఆరాధ్యదైవం" ఈ ప్రపంచానికి స్థిరత్వము కల్పించువాడు. "అదే విధముగా జీవనాధారమునకు మరియు లోకాల ఉనికికి మూల కారకుడు, శరణుడు, తన ఏ అనుగ్రహా లక్షణాన్ని కూడ తన ప్రాణుల నుండి దూరమవడంను భరించలేని వాడు, తన లక్షణాలను నిరుపయోగముగా,పనికి రాకుండా వదిలివేయడు. అతని ప్రతీ లక్షణం సమయస్ఫూర్తితో వెను వెంటనే బహిర్గతమవుతుంది." (బరహీనే అహ్మదియ్య, భాగం 2, రూహాని ఖజాయిన్ సంపుటి 1, పుట 113-114, మిగిలిన అనుబంధము సంఖ్య 10).

మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం మరొక చోట ఇలా తెల్పినారు:

"పరిశుద్ధ హృదయము గలవారు ఎంతటి అదృష్టవంతులు, శుభ ప్రదులు. వారు అల్లాహ్ తాలా వైభవమును, మహాత్యపు బహిర్గతను

R. Subbarao
MARKETING HEAD
GENESIS AQUA NATURELS
89855 87875, 99494 12352
genesisaquanaturels@gmail.com
#C Block, Flat No. 414,
Madhinagauda,
Hyderabad,
Telangana - 500 050.

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

ఆశించెదరు. ఎందుకనగా అల్లాహ్ తాలా వారికి ఇతరులపై ప్రాధాన్యత నిచ్చును. నా వ్యతిరేకుల, నా అనుచరుల మధ్య తుది తీర్పు అల్లాహ్ యే వెలువరించును. అతడే మన మరియు మన వ్యతిరేకుల హృదయాలను బాగుగా ఎరుగును. ఎవరి హృదయాలు ప్రపంచికతలో లీనమై యున్నాయి. ఎవరి హృదయాలు దేవుని కొరకు పరితపిస్తున్నాయనే విషయాన్ని కూడ అతడు గమనిస్తూనే ఉన్నాడు." మరల ఇట్లనిరి. " హృదయాలు పరిశుద్ధం కానంత వరకు ఆధ్యాత్మికత అంటుకట్టుకోదనే విషయాన్ని కూడ బాగుగా గుర్తుంచుకోవాలి. మనస్సు పవిత్రతను, పరిశుద్ధతను అలవర్చుకున్నప్పుడే దాని అభివృద్ధికి కావలసిన ప్రత్యేక శక్తి సామర్థ్యములు మనస్సులో జనించును. ఆపై అందుకు కావలసిన అన్ని రకాల సౌకర్యాలు ఏర్పర్చబడుతాయి. అలా అది అభివృద్ధి చెందుతుంది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను చూడండి, వారు ఒంటరిగానే ఉండేవారు. పైగా నిస్సహాయ స్థితిలో వారు

**యా అయ్యు హన్నాసు ఇన్ని రసూలుల్లాహి ఇలైకుం జమీఆ**

(ఆరాఫ్ : 159) అని ప్రకటన చేశారు. ఒక నిస్సహాయుడి ఈ ప్రకటన ఒక రోజు తప్పకుండా సఫలీకృతమవుతుందని ఆ సమయంలో ఎవరు ఊహించగలరు?. అంతేగాకా వారిపై ఎన్నో రకాల కష్టాలు వచ్చి పడ్డాయి. వాటిలో వెయ్యివ వంతు కూడ మనపైరాలేదు." (మల్ఫూజాత్ సంపుటి 8, పుట 157-158).

మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రపంచానికి ఉపోద్ఘాతం చేస్తూ ఇలా తెల్పినారు:

"నేను చేయు ఉపోద్ఘాతమేమనగా, మీరు మీ విశ్వాసాన్ని కనిపెట్టు కుంటూ ఉండండి. అంతేగాని మీరు గర్వమును, నిర్లక్ష్యమును చూపుతూ ప్రతాపవంతుడైన దేవుని దృష్టిలో తలబిరుసు వారిలా నిలువకుము. చూడండి, దేవుడు మీపై కరుణించ వలసిన సమయంలోనే కరుణించెను. కావున అతని అనుగ్రహాలన్నింటికి వారుసలుగుటకు ప్రయత్నించుము. గౌరవించదగిన వ్యక్తులనే కాళ్ళ క్రింద నలిపివేయడంను అల్లాహ్ తాలా ఆకాశం నుండి చూస్తున్నాడు. అందరి కన్న ఉత్తముడైన సందేశహరున్ని దూషించుచున్నారు. వారిని అబద్ధీకులలో, మోసగాళ్ళలో, దుష్కార్యములు చేయువారిలో పరిగణి స్తున్నారు. వారి గ్రంథమైన పవిత్ర ఖుర్ఆన్‌ను చెడు వాక్యాలతో కలుపుచు మానవుని వాక్కులుగా భావిస్తున్నారు. కావున అతడు తన వాగ్దానాన్ని గుర్తుచేసుకొనెను. ఆ వాగ్దానము ఇన్నా నహ్ను నజ్జల్‌నా జ్జిక్‌రా వ ఇన్నా లహూ లహాఫిజూన్ (అల్ హజర్ :10) సూక్తిలో తెలుపబడింది. కావున నేడు ఆ వాగ్దానమే పూర్తి గావించబడు రోజు. అతడు గొప్ప గొప్ప బలమైన దాడుల ద్వారా, రకరకాల చిహ్నముల ద్వారా ఈ పరంపర అతడు స్థాపించినదేనని మీపై నిరూపించాడు. ఇలాంటి ఖచ్చితమైన, నమ్మకమైన దేవుని సంకేతాలను నేడు చూస్తున్నట్లుగా మీ కన్నులు గతంలో ఎప్పుడైనా చూశాయా?. అల్లాహ్ తాలా మీ కొరకు మల్ల యుద్ధం చేయువారి వలే అన్య జాతుల వారితో పోరాడినాడు. వారిపై విజయాన్ని సాధించాడు. ఆథమ్ వ్యవహారము కూడ ఒక కుస్తితో సమానమే. ఆథమ్ ఎక్కడ ఉన్నడో నేడు వెతికి పట్టుకోండి?. వినండి, అతడు ఎప్పుడో మట్టిలో కలిసి పోయాడు. సువార్త వాణిలో పేర్కొన నిబంధన ప్రకారమే కొన్ని రోజులు అతనిని వదిలివేయడం జరిగింది. ఆ తరువాత సువార్త వాణిలో పేర్కొన్న ఆ నిబంధన ప్రకారమే అతనిని పట్టుకోవడం జరిగింది. రెండవ కుస్తి లేఖ్రామ్‌తో జరిగింది. ఈ కుస్తిలో కూడ అల్లాహ్ తాలా ఏ విధముగా విజయమును సాధించినాడో ఒక్కసారి ఆలోచించి చూడండి. సువార్త వాణిలో అతని మరణంను గూర్చి ముందుగా తెల్పినట్లుగా ప్రతి ఒక్క సంకేతము బహిర్గతమవడాన్ని మీరు మీ కన్నులతోనే చూశారు. దేవుని ఆక్రోశ సంకేతము ఒక జాతిని కఠినమైన శోకమునకు గురి చేసింది. మీకు మరియు మీ ప్రత్యుర్థుల విషయంలో గతంలో అతడు ఈ విధమైన తన ప్రతాపంను చూపడంను మీరు ఎప్పుడైన చూశారా?. కావున ఓ ముసల్మానుల సంతానమా! దేవుని కార్యములను అవహేళన చేయకుము. మూడవ కుస్తి సర్వధర్మ మహా సమ్మేళనం. ఈ కుస్తిలో కూడ అల్లాహ్ తాలా ఏ విధముగా ఇస్లాం వైభవాన్ని చాటి చెప్పినాడో చూడండి. మీకు కూడ తన సంకేతమును చూపించాడు. సమయానికి ముందే నీ వ్యాసమే విజయము సాధిస్తుందని తన దాసునిపై బహిర్గతం కూడ చేసెను. చివరికి అలానే చేసి చూపెను. పైగా ఆ వ్యాసము తన శుభప్రదమైన ప్రభావంతో శ్రోతలందరిని ఆశ్చర్యమునకు గురి చేసింది. ఇది దేవుని పనియా లేకా మరొకరి పనియా?."

ఇక్కడ ఇస్లాం తత్వజ్ఞానంను చదువి వినిపించినటు వంటి జల్సాను గూర్చి ప్రస్తావించడం జరుగుతుంది. అక్కడ లభించే విజయమును గూర్చి ముందుగానే అల్లాహ్ తాలా హుజూర్ (అ)కు తెలిపెను. ఈ విషయాన్ని హుజూర్ (అ) ప్రకటణ రూపంలో కూడ ప్రచురించారు. అన్యులు కూడ నిస్సందేహముగా ఈ వ్యాసమే గొప్పగా ఉన్నదని కొనియాడారు.

మరల వారిట్లు తెల్పినారు: " మరల నాలుగవ కుస్తి డాక్టర్ క్లార్క్ యొక్క వ్యాజ్యము. ఇందులో ఆర్యులు, క్రైస్తవులు, ముసల్మానులకు చెందిన మూడు జాతుల వారు ఏకమై నాపై మోపిన హత్యా నేరమును సత్యమని నిరూపించుటకు ప్రయత్నించారు. ఈ విషయంలో కూడ అల్లాహ్ తాలా ముందు నుండే వారు తమ ప్రయత్నములో పరాజయం పొందెదరని తెల్పినాడు. సుమారుగా 200ల మందికి తీర్పు వెలువడుటకు ముందే ఈ దైవవాణిని వినిపించడం జరిగింది. చివరికి మాకే విజయం చేకూరింది. 5వ కుస్తి మిర్జా అహ్మద్ భేగ్ హొషియార్ పూర్ యొక్క వ్యాజ్యము. వీరి బంధువు మిత్రులు ఇస్లాంను అవహేళన చేసేవారు. వీరిలో కొందరు మార్గభ్రష్టత్వమును స్వీకరించి ఖుర్ఆన్ షరీఫ్‌ను చాలా దారుణంగా అవమానిస్తూ, ఇస్లాంను దూషిస్తూ ఇస్లాం వైభవమును గూర్చి సంకేతము చూపమని నన్ను కోరేవారు. పైగా ప్రకటనలు కూడ ప్రచురించేవారు. చివరికి అల్లాహ్ తాలా వారికి సంకేతమును చూపెను. అదేమనగా అహ్మద్ భేగ్ తన బంధువు మిత్రులలో కొందరి మరణాలను చూసి మూడు సంవత్సరాల వ్యవధిలో మరణించును. చివరికి అలానే జరిగింది. అతడు కూడ నిర్ణయిత సమయంలో మృతి చెందెను. ప్రతి దుష్కార్యమునకు ఒక శిక్ష ఉండునని కూడ తెలుసుకున్నాడు." (అయ్యామే సులహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 14, పుట 325-327)

మొత్తానికి వారు (అ) దేవుడు అవతరింప జేసిన వారితో పోరాడకుమని ప్రపంచాన్ని హెచ్చరించారు. అల్లాహ్ తాలా అవతరింపజేసినచో అతడే తప్పక వారికి సహాయ సహకారములు అందించును. సంకేతాలను కూడ ప్రదర్శించును. మరల వారిట్లనిరి. అల్లాహ్ తాలా నాతో ఎంతో వైభవముగా ఇలా తెలిపెను. "ప్రపంచాన్ని భయపెట్టువాడు ఒకడు వచ్చెను. కాని ప్రపంచం అతనిని స్వీకరించలేదు. కాని దేవుడు అతనిని స్వీకరించును. ఆపై ఎంతో బలమైన దాడులతో అతని సత్యాన్ని బహిర్గతం చేయును. " (బరహీనే అహ్మదియ్య, భాగం 4, రూహాని ఖజాయిన్ సంపుటి 1, పుట 665, అనుబంధము సంఖ్య 4)

నేడు సుమారుగా 200లకు పై దేశాలలో వ్యాపించినటు వంటి అహ్మదియ్య జమాఅత్ అల్లాహ్ తాలా వారి సత్యమును ప్రపంచంపై బహిర్గతం చేస్తున్నాడని ప్రకటన చేస్తున్నారు. అల్లాహ్ తాలా మనలను కూడ వారి సందేశమును వ్యాపింపజేయు వారిలో భాగస్వాములుగా చేయును గాకా!, మన విశ్వాసాన్ని నమ్మకాన్ని పటిష్టం చేయును గాకా!, మన బాధ్యతలను

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None

మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ
**అన్నికంపెనీల సెల్ రిచార్జ్‌లు చేయబడును.**

**ఇమామ్ వాఖ్యములు**

మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు." (ఖుత్బా జుమా 1 జనవరి 2016)

దుఆ ఆశించువారు: *Darga sb, jamat Ahmadiyya Vizag (A.P)*

నెరవేర్చు అదృష్టమును మనకు కల్పించుగాకా!. (ఆమీన్).

ఇప్పుడు నేను నేడు వ్యాపిస్తునటువంటి కరోనా వైరస్‌ను గూర్చి ప్రపంచీకులు చేస్తున్నటు వంటి చర్చలను గూర్చి , వారి సమీకరణలను గూర్చి మీ ముందు ప్రస్తావించెదను.

ఫ్లిప్ జోన్సటన్ టెలిగ్రాఫ్ మార్చి 18, 2020 నాటి పత్రికలో తమ అభిప్రాయమును ఈ విధముగా వ్రాసారు. నిట్ ఫ్లక్స్ మరియు అదే విధముగా ఇతర సంస్థల నివేధికానుసారం నేడు ప్రదర్శిస్తున్నటు వంటి 2011 సం॥కు చెందిన ఒక సినిమా చాలా ప్రాముఖ్యతను సంతరించు కుంటుంది. ఆ సినిమా పేరు కోంటచెన్. ఆ సినిమాలో ఒక వైరస్ వ్యాపించడం, వైజ్ఞానికులు, ఆరోగ్య శాఖ వారు ఆ వైరస్‌ను గుర్తించడం, ఆపై వైరస్‌ను అదుపు చేయడం కోసం పూర్తి స్థాయిలో ప్రయత్నించడం, ఈ ప్రయత్నంలోనే సమాజిక వ్యవస్థ చిన్నాభిన్నం కావడం, చివరికి ఆ వైరస్ వ్యాప్తిని అడ్డుకోవడం కోసం ఒక వ్యాక్సిన్ కనుగొన్నట్లు ప్రపంచానికి ప్రచారం చేయడం వంటివి గలవు. మరల వారిట్లు వ్రాసారు. ఇలా ప్రపంచ వినాశనంపై తీసిన సినిమా పట్ల కూడ మనం ఇంతగా ఆసక్తిని కనబర్చడం బహుశా చాలా కాలం నుండి మనం స్థిరత్వంతో ఉండడం మరియు అభివృద్ధి చెందడమేనని నేను భావిస్తున్నాను. ప్రపంచీకులు అభివృద్ధి చెందడమే ఇందుకు కారణం కావచ్చును. మనలో అనేకులు ఈ అభివృద్ధి చిరకాలం ఉంటుందని బహుశా భావిస్తున్నట్లు ఉన్నారు. మరల వారిట్లనిరి. చాలా విచిత్రమైన విషయమేమనగా, కేవలం రెండు వారాలలోనే మన ప్రపంచం పూర్తిగా భిన్నస్థితికి చేరుకుంది. మరల వారిట్లు వ్రాసారు: మన ప్రణాళికలు అన్ని ఆగిపోయాయి. భవిష్యత్తును గూర్చి మనం కన్న కలలన్ని చెదిరిపోసాగాయి. మరల వారిట్లు వ్రాసారు. నేడు ఈ వైరస్ వలన కలుగుతున్న భయాందోళనలు సరి హద్దు ప్రాంతాలలో యుద్ధాల కారణంగా అణుబాంబులు వేసుకున్నప్పుడు గాని లేదా కొంత కాలం క్రితం ఏర్పడిన వాణిజ్య రంగపు యుద్ధ ప్రభావం వలనగాని కలుగలేదు. మరల ఇట్లు వ్రాసెను. చివరికి గత ప్రపంచ యుద్ధాల సమయంలో కూడ ప్రజలు సినిమా థియేటర్‌లకు, రెస్టారెంట్లకు, కేఫ్ క్లబ్స్‌కు మరియు పబ్స్ వంటి వాటికి కూడ వెళ్ళేవారు. కనీసం ప్రజలకు ఇలాంటి ప్రాంతాలకు వెళ్ళే అవకాశం ఉండేది. కాని నేడు ఈ అవకాశం కూడ ప్రజలకు లభించడం లేదు. మనలో అనేకులు రెండవ ప్రపంచ యుద్ధం తరువాతనే జన్మించి జీవనం కొనసాగిస్తున్న వారు గలరు. మనవారు ఎక్కువగా సిరిసంపదలను, ప్రశాంత వాతవరమునే పొందారు. ఇలాంటి స్థితిని మనపూర్వికులు ఎన్నడు ఊహించను కూడ ఊహించలేదు. ఇలాంటి వాటిని గూర్చి ఆలోచించడానికి వారు మనము ఉన్నటువంటి స్థితిలో లేకుండెను. మరల వారిట్లు వ్రాసిరి. బహుశా శాస్త్రవేత్తలు మన ప్రాణాలను కాపాడుట కొరకు ఈ వైరస్‌కు తగిన వైద్యంను గాని వాక్సిన్‌ను గాని కనిపెట్టవచ్చును. మరల ఇట్లనిరి. అమెరికాలోని సెనిటైల్‌లో నేడు స్వచ్ఛందముగా ముందుకు వచ్చిన మానవులపై ప్రయోగాలు కూడ ప్రారంభించారు. కాని ఈ వ్యాక్సిన్ ద్వారా ప్రజలకు ప్రయోజనం కల్గుతుందా లేదా అని తెలుసుకోవడానికి కూడ బహుశా కొన్ని మాసాల సమయం పట్టవచ్చును అనేది ఇప్పుడు మన ముందున్న ముఖ్యాంశం. మరల వారిట్లు వ్రాసారు. గత చరిత్రను పరిశీలించి చూసినచో ఇలాంటి పరిస్థితులు ఎదురైనప్పుడు ప్రజలు తమ ధార్మిక సిద్ధాంతాలను అనుసరించి ఇలాంటి క్లిష్ట పరిస్థుతుల నుండి బయపడినట్లు మనకు ఆధారాలు లభిస్తాయి. అనగా పూర్వ కాలంలో కూడ ప్రజలకు ఇలాంటి సంక్లిష్ట పరిస్థితులు ఎదురైనప్పుడు దైవాదేశాలను పాటిస్తూ బ్రతికి బయట పడినట్లు ఆధారాలు గలవు. అలా వారు తమను తాము ఆయా కష్టాల నుండి కాపాడుకొనుటకు దేవుని వైపు మళ్ళేవారు. ఈ నాస్తికుడు మరల ఇలా వ్రాస్తున్నాడు. ఇలాంటి సమయంలో తమను తాము సంతృప్తి పర్చుకోవడం కోసం నాస్తికులు ఒక సెక్యులర్ మానవతవాదంను ఏర్పాటు చేసుకుంటారు. ఇది వారి ఊహాభరిత ఉజ్వల భవిష్యత్తుకు ప్రాథమిక మెట్టు. మానవుడు తన ప్రయత్నాల ద్వారా సృష్టిలో తలెత్తు విపత్తులను సరిచేయవచ్చుననే భావన నాస్తికుల దృష్టిలో ఉంటుంది. అంతేగాని వారు ఈ విపత్తులను దైవవిధికి గాని దేవుని ఆక్రోషంకు గాని జోడించరు. మరల వారిట్లు వ్రాసారు. అంతర్జాతీయ పర్యావరణ హెచ్చరిక అయినను లేదా మరేదైన అంటువ్యాధితో కూడిన వైరస్‌యే అయినను అన్ని సర్ధుకుంటాయని ప్రజలు అంటూ ఉండగా మనం అనేక సార్లుగా వింటూ ఉండే వారము. ఎందుకనగా శాస్త్రవేత్తలు నివారణోపాయమును కనుగొంటారనే నమ్మకం వారికి ఉండేది. ఇలా విశ్వాసంను పెంచుకోవడం సరైనదా? కాదా? అనే విషయం మనకు అతి తొందరలోనే తెలిసే అవకాశం ఉన్నది. ఒకవేళ అలా సర్దుకోకపోయినచో మరల ఇట్లనెను. నేను (అనగా ఆ నాస్తికుడు, నేను కాదు) బహుశా చర్చికి వెళ్ళవలసి వస్తుంది. ప్రస్తుతం నేను మతాచారాలకు, దేవునికి దూరముగా ఉన్నాను. ఇలాగే జరుగుననే సూచనలు బాహ్యాముగా కనిపిస్తున్నాయి. అనగా బాహ్యాముగా చూసినచో శాస్త్రవేత్తలు తెల్పినట్లుగా ఒకవేళ ఈ వైరస్‌కు వారు వ్యాక్సిన్ కనిపెట్టలేక పోయినచో చర్చికి వెళ్ళవలసి వస్తుంది. మతాచారములను పాటించవలసి వస్తుంది. మొత్తానికి ఈ వైరస్ ప్రపంచీకులను తప్పని సరిగా దేవుని వైపు మళ్ళించునట్లు చేస్తుంది. కాని ఇస్లాం ప్రకటించు దేవుడే నిజమైన దేవుడు, సజీవుడైన దేవుడు. తన వైపు అడుగులు వేయువారికి తన మార్గమును చూపుదునని ప్రకటించెను. ఒక్క అడుగు వేసినను ఎన్నో అడుగులు ముందుకు వచ్చి మన చేతులు పట్టుకుట్టానని ప్రకటణ చేసెను. కావున ఈ పరిస్థితుల దృష్ట్యా మనం మనలను చక్కదిద్దుకోవడమే గాకుండా ప్రభావితులను చేయు విధముగా ప్రచార కార్యక్రమాలను కూడ తగిన రీతిలో నిర్వహించాలి. ప్రపంచానికి గతంలో కన్న ఎక్కువగా ఇస్లాంను గూర్చి పరిచయం చేయవలసిన అవసరం ఎంతైన గలదు. ఒకవేళ మీరు మీ ప్రాణాలను కాపాడుకోదలచినచో మీ అసలైన సృష్టికర్తను గుర్తుంచండి అని ప్రతి అహ్మదీయుడు ప్రపంచీకులకు తెలియజేయాలి. ఒకవేళ మీ అంతము మంచిగా కావాలని భావిస్తున్నచో మీ సృష్టికర్తను తప్పక తెలుసుకోండి. పరలోక జీవితమే అసలైన జీవితమని గ్రహించండి అని తెలుపాలి. అంతేగాకా అతనికి సాటిగా మరొకరిని ఆరాధించ కూడదని, మానవుల హక్కులను చెల్లించాలని తెలియజేయాలి.

అల్లాహ్ తాలా ప్రతి ఒక్కరికి ఈ అవకాశమును కల్పించాలని దుఆలు చేయాలి. ఇలాంటి విపత్తులు పెరుగుతూనే ఉంటాయని ప్రపంచీకులు కూడ తెలియ జేస్తున్నారు. కావున మన అంతిమ సమయం కూడ మేలుగా ఉండడం కొరకు మనం కూడ దేవుని వైపు మ్రొగ్గు చూపాలి. అదే విధముగా ప్రపంచీకులకు కూడ మీరు మీ ఉత్తమ అంతిమమును పొందాలనుకున్నచో, అసలైన పరలోక జీవితాన్ని అస్వాధించాలనుకున్నచో ఈ సృష్టికర్త వైపు మ్రొగ్గు చూపాలని తెలియజేయాలి. ఈ విషయంలో ఒక శ్రాస్తవేత్త ఈ విధముగా హెచ్చరిస్తున్నాడు. దా టైమ్స్ అనే వార్తా పత్రికలో మార్చి 6న ఈ వ్యాసం ప్రచురించ బడింది. అదేమనగా ఒక శాస్త్రవేత్త ఈ విధముగా హెచ్చరిస్తున్నాడు. ఈ భయంకరమైన వైరస్ తన జన్యూపరమైన మార్పులను చేసుకొనుటకు అధిక అవకాశాలు గలదు. ఫలితముగా కొన్ని సంవత్సరాలలోనే మరొక క్రొత్త రకమైన కరోనా వైరస్ ప్రపంచములో మరల ఉద్భవించవచ్చును.

| ఇమామ్ వాఖ్యములు | ‘‘ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సా ధించరు’’ (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379) |
|---|---|

దుఆ ఆశించువారు: *Mahmood Ahmad Babu sb, Ameer Zila, Mahaboob Nagar, (Telangana)*

| ఇమామ్ వాఖ్యములు | ‘‘ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును’’ (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

వారు ఇలా వ్రాసారు. బహుశా ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి ఒక క్రొత్త రకమైన వైరస్ వెలుగులోకి రావచ్చును.

మరల బెలుంబర్గ్ కూడ ఒక వ్యాసాన్ని వ్రాసారు: అందులో వారిలా పేర్కొన్నారు. శాస్త్రవేత్తలు కరోనా వైరస్‌ను అదుపు చేయగలరు. కాని మానవ జీవితం మాత్రం నిరంతరం అంటువ్యాధులతో పోరాడవలసి ఉంటుంది. మానవ జీవనం మరియు సూక్ష్మజీవన కణాల అభివృద్ధి ప్రక్రియలో సూక్ష్మ జీవన కణాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం 1970వ సం॥ తరువాత నుండి ఇప్పటి వరకు 1500లకు పైబడిన వైరస్ కణాలను కనుగొనడం జరిగింది. ప్రత్యేకించి 21వ శతాబ్ధంలో ఈ అంటువ్యాధులు ఎన్నో రెట్లు వేగంగా , చాలా దూర ప్రాంతాలకు కూడ వ్యాపిస్తున్నాయని తెలిసింది. మరల ఇలా పేర్కొన్నారు. గతంలో కేవలం కొన్ని ప్రాంతాలకే పరిమితమైన ఈ వ్యాధులు ప్రస్తుతం అంతర్జాతీయ స్థాయిలో కూడ వ్యాపించడం మొదలు పెట్టాయి. మొత్తానికి ఇదొక వివరణాత్మకమైన వ్యాసం. దీనిని పూర్తిగా ఇక్కడ ప్రస్తావించలేము. కావున మన అంతిమము ఉత్తమ మగుటకు గతంలో కన్న ఎక్కువగా దేవునితో అనుబంధమును ఏర్పర్చుకొనుట చాలా ముఖ్యం. అల్లాహ్ తాలా మనందరికి ఇందుకు అవకాశమును కల్పించుగాకా!. కరోనా వైరస్‌ను గూర్చి నేను గతంలోనే కొన్ని మార్గదర్శకాలు చేశాను. మళ్ళీ ఒక్కసారి నేను వాటిని గుర్తు చేస్తాను. ఎందుకనగా ఈ వైరస్ నేడు ప్రపంచంలో చాలా వేగంగా వ్యాపిస్తుంది. ఇక్కడ కూడ దీని ప్రభావం చాలా అధికముగా ఉన్నది. ప్రభుత్వాలు కూడ చాలా కఠినమైన చర్యలు చేపట్టుటకు ప్రయత్నిస్తున్నాయి. కొన్ని కఠినమైన చర్యలు తీసుకుంటున్నాయి కూడ. వ్యాధులు ప్రభలు చున్నప్పుడు, అంటు వ్యాధులు వ్యాపిస్తున్నప్పుడు అవి అందరిని తమ గుప్పెట్లోకి తీసుకుంటాయి. అందుకే ప్రతి ఒక్కరు ఈ విషయంలో చాలా జాగ్రతలను పాటించాలి. ప్రభుత్వాలు ఇచ్చే సూచనలను పాటించాలి. వృద్ధులు, అనారోగ్యముతో బాధపడుచున్న వారు, వ్యాధి నిరోధక శక్తి తక్కువ ఉన్నవారు, శారీరకంగా బలహీనముగా ఉన్న వారు చాలా జాగ్రతలు పాటించాలి. వృద్ధులు తమ గృహాల నుండి బయటికి వెళ్ళు టకు తక్కువగా ప్రయత్నించగలరు. ప్రభుత్వం కూడ ఈ విషయాన్నే ప్రకటిస్తుంది. ఆరోగ్యముగా ఉన్నవారు తప్ప మిగిలిన వారందరు ఇంట్లోనే ఉండడం చాలా ముఖ్యం. మస్జిద్‌కు వచ్చు వేళలలో కూడ జాగ్రతలు పాటించగలరు. జుమా నమాజ్‌లను కూడ మీ సమీపంలో ఉన్నటువంటి మస్జిద్‌లోనే చదువుటకు ప్రయత్నించగలరు. నేటి హాజర్ శాతాన్ని చూస్తున్నచో అధికులు వారి వారి ప్రాంతములో ఉన్నటువంటి మస్జిద్‌లోనే నమాజ్ సల్పుచున్నట్లు తెలుస్తుంది. ఒకవేళ ప్రభుత్వం నుండి జుమా కొరకు ఏకం కాకుడదనే ఆదేశాలు జారి కానిచో జుమా నమాజ్‌లను కూడ తమ తమ సమీపంలో ఉన్నటు వంటి మస్జిద్‌లలో సలుపగలరు. ప్రత్యేకించి స్త్రీలు మస్జిద్‌కు రాకుండా జాగ్రతలు వహించగలరు. పిల్లలతో వచ్చేవారు తప్పకుండా ఇంట్లోనే ఉండాలి. తమ శారీరక శక్తిని పెంచుకొనుటకు ఎక్కువ శాతం విశ్రాంతి తీసుకొనుటకు ప్రయత్నించాలని డాక్టర్లు కూడ పదే పదే సూచిస్తున్నారు. ఇందుకోసం ప్రతి ఒక్కరు తమ నిద్రను పూర్తి చేసుకోవాలి. నిర్దిత సమయం వరకు నిద్రించాలి. మీరు మరియు మీ పిల్లలు పెద్దలు 6 నుండి 7 గంటల వరకు పిల్లలు 8 నుండి 10 గంటల వరకు నిద్రించాలి. ఈ విషయంలో తప్పకుండా జాగ్రతలు తీసుకోవాలి. అంతేగాని రాత్రియంతయు మేల్కొని లేదా రాత్రి 12 గంటల వరకు టీ.విలు చూస్తూ ఉదయం వేళ ఆలస్యంగా నిద్రలేచినచో ముందుగా నమాజ్‌లను కోల్పోవలసి వస్తుంది. ఆ తరువాత త్వర త్వరగా నిద్రలేచి ఒకటి రెండు గంటలలో సిద్ధమై కార్యాలయాలకు వెళ్ళినచో ఆ ఒత్తిడి మొత్తం ఆ రోజు అలసత్వమును, బద్ధకమును కల్గించి మనిషిని బలహీనుడిగా చేస్తుంది. ఫలితముగా ఇలాంటి వ్యాధులకు త్వరగా బలై పోతుంటారు. అదే విధముగా పిల్లలను కూడ త్వరగా పడుకొబెట్టి, త్వరగా మేలుకొను అలవాట్లను నేర్పించాలి, 8 నుండి 9 గంటల వరకు నిద్రించేలా చూడాలి. ఆపై బయటి పదార్థాలు తినకుండా తగు జాత్రలు తీసుకోవాలి. అదే విధముగా పెద్దలు చిప్స్ ప్యాకెట్స్ వంటి వాటిని పిల్లలకు తినడానికి ఇస్తుంటారు. లేదా కొన్ని రసాయనాలతో తయారు చేసిన తినుబంధారాలను పిల్లలకు ఇస్తుంటారు. ఇవి ఆరోగ్యానికి చాలా హానికరం. వాటి నుండి దూరముండవలెను. ఇలాంటివి నెమ్మది నెమ్మదిగా శారీరక శక్తిని బలహీన పరుస్తాయి.

ప్రస్తుత రోజులలో మంచి నీళ్ళు అధికముగా త్రాగవలెనని మరల డాక్టర్లు సూచిస్తున్నారు. ప్రతి గంటకు లేదా అర గంటకు, ముప్పావు గంటకు ఒకటి నుండి రెండు సార్లు చొప్పునైన మంచి నీళ్ళు త్రాగవలెను. అనారోగ్యమునకు గురి కాకుండా ఉండుటకు ఇది కూడ ఒక చిట్కా. చేతులను శుభ్రముగా కడుక్కోవాలి. ఒకవేళ సానిటరైజ్ లేకున్నను చేతులు కడుక్కొవాలి. నేను ముందుగా తెల్పినట్లుగా చివరికి 5సార్లు వజూ చేసుకొన్నను వారికి శుభ్రముగా ఉండు అవకాశం లభిస్తుంది. తుమ్ముల విషయంలో నేను ముందుగానే తెలిపినాను. మస్జిద్‌లో గాని, సాధారణముగా ఇంట్లో ఉన్నప్పుడు గాని చేతి రుమాలును అడ్డుపెట్టుకొని, ముక్కుకు అడ్డుగా పెట్టుకొని తుమ్మవలెను. లేదా ప్రస్తుతం డాక్టర్లు సూచించినట్లుగా మోచేతిని అడ్డుపెట్టుకొని తుమ్మవలెను. ఫలితముగా తుమ్ముల వలన వచ్చే చుక్కలు అటు ఇటు పడవు. మొత్తానికి పరిశుభ్రత చాలా ముఖ్యం. ఇందుకోసం చాలా జాగ్రతలు తీసుకోవాలి. కాని దుఆయే మన చివరి ఆయుధం. అల్లాహ్ తాలా మనందరిని ఈ వైరస్ బారి నుండి కాపాడాలని దుఆ చేయవలెను. ఏదో ఒక కారణంగా ఈ వైరస్ బారిన పడిన అహ్మదీయులందరి కొరకు కూడ ప్రత్యేకించి దుఆలు చేయవలెను. లేదా ఈ వైరస్ సోకిందని డాక్టర్లకు అనుమానం వచ్చి ఉండవచ్చును. లేదా ఇతర జబ్బులకు గురైఉండవచ్చును. కావున వారి కొరకు కూడ దుఆలు చేయగలరు.

నేను ముందుగా తెల్పినట్లుగా ఇతర అనారోగ్య కారణాల వలన ఏర్పడిన బలహీనతల వలన కూడ ఈ వైరస్ సోకవచ్చును. వారికి కోసం కూడ దుఆ చేయగలరు. అల్లాహ్ తాలా వారికి కూడ స్వస్థతను ప్రసాదించుగాకా!, సాధారణముగా అందరి కొరకు దుఆలు చేయవలెను. అల్లాహ్ తాలా ఈ ప్రపంచాన్ని ఈ వైరస్ భారి నుండి, దాని చెడు ప్రభావాల నుండి కాపాడుగాకా! అనారోగ్యమునకు గురైన వారికి త్వరగా సంపూర్ణ స్వస్థత కల్గించుగాకా!, అహ్మదీయులందరికి స్వస్థత చేకూర్చుతూ వారి విశ్వాసాన్ని, నమ్మకాన్ని పటిష్టం చేయుగాకా!. (ఆమీన్).

---


**హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము**

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ. لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ. ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ.

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేము అతనిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్యా జమాఅత్ స్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్ది మహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు “నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించినాను” అని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

**“అల్లాహ్ ప్రమాణము”**

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఆసిక్త గలవారు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారాసంప్రదించి ఉచితముగా పొందగలరు.

Postal Address: Muhammad Javed Ahmad, H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital, BARKATPURA, KACHIGUDA, 500 027.
Mobile:98663 58609,75693 58609, email: javidashu123@gmail.com

**పవిత్ర రంజాన్ మాసమును పురస్కరించుకొని హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు జూన్ 19 వ తేది 2015వ సంవత్సరమున ప్రసంగించిన జుమా ప్రసంగంను పాఠకుల కొరకు అందించడం జరుగుతుంది.**

ఈ రోజు శుభప్రదమైన శుక్రవారము పవిత్ర రంజాన్ మాసములోని మొదటి ఉపవాసము. ఈ దినము అనంత శుభములతో ప్రారంభమైన పర్వదినము. శుభకరమైన జుమా దినపు ప్రాముఖ్యత గురించి ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వార్త నందించినారు. వారి ఈ వార్త శాశ్వితమైనది. ఈ రోజున విశ్వాసి దేవుని వద్ద చేసిన ప్రార్థనలు ఆమోదింపబడునొక ఘడియ వచ్చును. (సహీ బుఖారీ కితాబుల్ జుమ బాబ్ స్వలా త్ ఫీ యోమి – ల్ జుముఅహ్ హదీసు నెం. 935)

అనంతరం రంజాన్ గూర్చి ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు సెలవిచ్చారు. 'రమ్‌జాన్ మాసము ప్రారంభమైనప్పుడు స్వర్గ ద్వారములు తెరువబడి, నరక ద్వారాలు మూసి వేయబడుతాయి.'

(సునన్ తిర్మాజీ కితాబుల్ సౌమ్ బాబ్ మా జాఅ ఫీ ఫజ్‌లీ షహరు రమజాన్ హదీసు నెం॥ 682)

ఈ మాసములో అల్లాహ్ తాలా కరుణ ప్రత్యేక ఉత్సాహంతో ఉండి, విశ్వాసులపై అల్లాహ్ కారుణ్య శుభముల, వరముల వర్షము కురిపిస్తుంది. కాని ఈ శుభములను ఆకర్షించుటకు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పలు షరతులను విధించినారు. అనగా ఈ రోజులలో వృధా మాటలు మాట్లాడకూడదు. అల్లరి, దుష్టత్వమునకు పాల్పడ కూడదు, దూషణలు, జగడములకు దిగకూడదు. ప్రతి చెడుకు బదులుగా ఉపవాసి ఇట్లనవలెను. నేను ఉపవాసం పాటిస్తున్నాను. (సహీ బుఖారీ కితాబల్ – సౌమ బాబ్ ఫజల్ సౌమ్ హదీసు – నెం॥ 1894)

అల్లాహ్ తాలా కోరకు నేను ఈ దుష్టత్వ కార్యముల నుండి దూరముంటున్నాను. ఈ పరిస్థితి ఏర్పడినప్పుడే నిజమైన ఉపవాసమగును. మరియు అల్లాహ్ తాలా ఆదేశానుసారము మానవుడు తన జీవితమును గడుపుటకు ప్రయత్నించును.

రమజాన్ మాసపు ప్రాముఖ్యత ఏమిటి ? ఎవరిపై ఉపవాసములు విధిగావింపబడినవి ? ఎలా పాటించాలి ? ఏ ఏ ఆంక్షలు కలవు ? అల్లాహ్ తాలా దీనిని

వ ఇజా సఅలక ఇబాది అన్ని ఫ ఇన్ని ఖరీబున్ ఉజీబు దావతద్దాయి
ఇజా ద ఆని ఫల్ యస్తజీబులి వల్ యూమినూ బి లా అల్లహుం
యర్షిదూన్ (అల్ బఖ్‌రహ్ – 187)

అనగా! నన్ను గూర్చి నా దాసులు నిన్ను ప్రశ్నించినప్పుడు నిశ్చయంగా నేను వారికి సమీపముగానే ఉన్నానని తెల్పుము. أُجِيبُ دَعْوَةَ الدَّاعِ إِذَا دَعَانِ నన్ను పిలుచు వాని ప్రార్థనలకు నేను సమాధానమిస్తాను. కావున వారు సన్మార్గము అవలంభించుటకు సావధానులై నా ఆదేశములను వినవలెను. నా యందు విశ్వాసముంచవలెను. రమజాన్ నెలలో వచ్చు జుమాల ప్రాధాన్యత రెట్టింపగును. పగలు, రాత్రులు కూడ దుఆలు ఆమోదించబడునవే. ఏ ఘడియలలో దుఆలు స్వీకరించ బడుతాయే తెలియదని అల్లాహ్ తెలిపెను. అందువల్ల పగలు, రాత్రి దుఆలలో గడుపుము. కావున మనము ఈ రోజులతో అధిక లబ్ధి పొందవలెను. సాధారణంగా రమజాన్ మాసంలో అల్లాహ్ తాలా షైతాన్‌ను బంధించి స్వర్గపు ద్వారాలు తెరచి, తన దాసులకు దగ్గర చేస్తాడు. కావున రమజాన్ మాసపు శుక్రవారాలతో పూర్తి లాభాన్ని పొందాలి. ఈ రోజులలో మానవుడు అత్యంత వినయ, విధేయతలతో అల్లాహ్ తాలాతో చేయవలసిన ముఖ్యమైన దుఆ ఏమనగా ! ఓ నా అల్లాహ్ ! నన్ను కేవలం రమజాన్‌లోనే కాక సాధారణ రోజులలో కూడ పగలు, రాత్రుల్లో దుఆలు స్వీకరించబడు ప్రజల సమూహములో చేర్చుము. తద్వారా రమజాన్ ఒక పవిత్ర మార్పుకు కారణం కాగలదు. ఈ విధంగా నేను కూడ శాశ్విత మార్గదర్శనం పొందువారిలో చేరుదును.

నేను పఠించిన గత సూక్తులలో ఉపవాసాల ఘనతను వివరిస్తు, మీ పూర్వపు జాతులపై కూడ ఉపవాసం విధిగావింపబడిందని అల్లాహ్ తాలా తెలిపినాడు. దీని భావము గత జాతులు ఉపవాసం ఉన్నందున మీకు ఉపవాసాలు ఉండవలెనని కాదు. ఈ సూక్తి చివరిలో లా అల్లకుం తత్తకూన్ అనబడెను. అనగా! మీరు దైవభీతిని పొంది, ఆధ్యాత్మికత మరియు సత్ ప్రవర్తనల లోపాల నుండి రక్షింపబడాలి.

ఇక్కడ నేను చదివిన సూక్తి చివరలో అల్లాహ్ తాలా లా అల్లహుం యర్షిదూన్ అనగా మార్గదర్శనం పొందుము అని తెలిపెను. అనెను రుష్ద్ అనగా సరియైన, నిజమైన సన్మార్గము, సరియైన ఆచరణ, సన్మార్గము, ఉత్తమ ప్రవర్తన మరియు వివేక, విజ్ఞాన పరిపూర్ణత మరియు వాటిని సరిగా వినియోగిస్తూ తమ స్థితిని మెరుగుపర్చుకొనుట, స్థిరత్వాన్ని ప్రదర్శించాలి. అల్లాహ్ తాలా ఎదుట మానవుడు వినయంతో నిలబడ్డప్పుడు దుఆల స్వీకరణ దృశ్యమును చూస్తాడు. అప్పడే దన్యుడగును. ఈ విధంగా అల్లాహ్ తాలా శుభాలను పొందుతాడు.

రమజాన్ అనంత శుభముల మాసము. కాని అల్లాహ్ ఆదేశాలను స్వీకరించి, విశ్వాసములో అభివృద్ధి చెందు వారికే ఆయా శుభములు లభించును. కేవలం రమజాన్ మాస జుమాలలో నిబద్ధతను చూపి తర్వాత ఇష్టం వచ్చినట్టుగా వ్యవహరిస్తామని భావించినచో ఇది అల్లాహ్ ఆజ్ఞలను పాటించినట్టు కాదు. మరియు విశ్వాసములో బలహీనతను ప్రదర్శించుట అవుతుంది. ఇటువంటి బలహీనతను ప్రదర్శించి అల్లాహ్ మా దుఆలను స్వీకరించుట లేదు అని ఫిర్యాదు చేయలేము. కావున అల్లాహ్ తాలా శరణు కోరుకొను నిజమైన విశ్వాసి అత్యంత వినయ, విధేయతలతో తమ బలహీనతలను, తప్పిదములను అంగీకరిస్తు ఈ రోజులలో దుఆలు

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలవు).**

**వ్యాస రచన పోటీ ఫలితాలు:**

భారతదేశంలో ఉన్నటు వంటి అహ్మదియ్యా విద్యార్థిని విద్యార్థులు, పురుషులు, మహిళలలో రచన సామర్థ్యాన్ని పెంపొందించుటకు ప్రతి సంవత్సరం నజారత్ తాలీమ్ ఖాదియాన్ వారు వ్యాస రచన పోటీలను నిర్వహిస్తున్నారు. కావున 2019–2020 వ సంవత్సరానికి గాను "హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి మార్గదర్శకాల వెలుగులో ఉత్సాహ భరిత ధార్మిక ప్రచారకుల బాధ్యతలు, విధులు" అనే అంశంను నిర్ణయించడం జరిగింది. ఈ వ్యాస రచన పోటిలో ప్రథమ, ద్వితియ, తృతియ స్థానాలను కైవసం చేసుకున్న వారి వివరాలు ఈ విధముగా గలవు.

ప్రథమ బహుమతి: గౌ॥ సర్వత్ నూర్ సయాద్ గారు. ఖాదియాన్.
ద్వితియ బహుమతి: గౌ॥ నజ్వా తారీఖ్ గారు. ఖాదియాన్.
తృతియ బహుమతి: గౌ॥ ఫజాలా కౌకబ్ గారు. ఖాదియాన్.
ప్రత్యేక బహుమతి: గౌ॥ ఆయిషా సలీం గారు. పాలాకాడ్, కెరళ.

(నాజిర్ తాలీమ్, సదర్ అంజుమన్ అహ్మదియ్య, ఖాదియాన్.)

చేయాలి. రమ్‌జాన్ నెలలో గల ఈ నమాజ్ జుమాల ఉత్తీర్ణత శాశ్వతమైనదిగా కావాలి అశాశ్వతం కారాదు. ఈ రోజులలోనే అల్లాహ్ తాలా సమీపిస్తాడని కావున ఇప్పుడు ఆరాధిస్తే సరిపోతుందని కొందరు భావిస్తారు. ఇలా భావించినచో ఆత్మవంచన అవుతుంది. కావున దీని నుండి దూరముండాలి. మరియు పరిపూర్ణ వినయ విధేయతలతో అల్లాహ్ తాలా దాసుడై అతని సామీప్యాన్ని పొందే ప్రయత్నం చేయాలి. అల్లాహ్ తాలా ఎల్లప్పుడు సమీపంగానే యున్నాడు. మరియు ప్రతి చోట కలడు. అయితే దాసుడు బహు దైవారాధన నుండి దూరముంటు కేవలం అల్లాహ్ కై సాష్టాంగము చేసినచో వారి స్థాయిని బట్టి ఆయన అనుగ్రహన్ని పొందును. అప్పుడే మన దుఆలు స్వీకరింపబడి అల్లాహ్ తాలాతో మనం కోరిన దానిలో మనకు ఉత్తమమైనది ప్రతి ఒక్కటి లభిస్తుంది.

కావున మనము సత్కార్యములు చేస్తూ దైవభీతి పై నిలుస్తూ మాత్రమే మన లక్ష్యాలను పొందగలమని గుర్తుంచుకొనుము. అల్లాహ్ తాలా మన కొరకు విధించిన ఫలములు వ్యక్తిగతంగా కూడ, జమాఅత్ పరంగా కూడ మనకు లభించును. నేను తెల్పినట్లు మనము వినయ, విధేయతను ప్రదర్శిస్తూ తమ పొరపాట్లను ఒప్పుకొని అల్లాహ్ తాలాను పొందుటకు కృషి చేసినచో అల్లాహ్ తాలా శుభముతో ఫలములు అందును. మానవునిలో లోపాలున్నను, పాపిష్టుడైనను, పొరపాటు చేసినను, అతని హృదయములో అల్లాహ్ తాలా భయము ఉన్నంత వరకు, తప్పులను అంగీకరించినంత వరకు అల్లాహ్ తాలా మన పాపాలను కప్పిపుచ్చుచుండును. మరియు ఒక రోజు అతనికి తప్పకుండ పశ్చాత్తాపము చెందు అవకాశం లభించును.

ఈ రోజులలో మనలోని ప్రతి ఒక్కరు మన కొరకు, మన బంధువుల కొరకు, జమాత్ సభ్యులకు అల్లాహ్ తాలా నిష్టాపరత లభించవలెనని దుఆ చేయాలి. మనము పరస్పరము బాధలో దుఆ చేసినప్పుడు దేవదూతలు కూడ మన కొరకు దుఆలు చేస్తారు. రమజాన్ నిజమైన, శాశ్వత శుభములను కూడ పొందు వారమవుతాము.

దైవ భక్తి అనగానేమి? అల్లాహ్ తాలా భయము, భక్తియే ధర్మబద్ధత మనలో అల్లాహ్ తాలా భయము, భక్తి ఉన్నంత వరకు మన లోపాలను, పాపాలను అల్లాహ్ తాలా కప్పిపుచ్చును. అతని రక్షణలో ఉంటాము. అతని భయ, భక్తులు మన హృదయములో నుండి చెరిగిపోయి. మన ఇష్టానుసారం తప్పు జరిగినచో, అల్లాహ్ భయ, భక్తి మనలో ఉన్నచో అల్లాహ్ తాలా అమితంగా క్షమించును. అల్లాహ్ భీతి అనగా అల్లాహ్ పై అభిమానము కావున ఈ అభిమానాన్నే మన హృదయాలలో నిలుపుకొని, దానిని ప్రదర్శిస్తున్నంత కాలం మనం వినాశనం నుండి రక్షించ బడుతాము. అది నిజమైన అభిమానమై ఉండాలి. అల్లాహ్ తాలా హృదయాలను ఎరుగును అతన్ని మోసం చేయలేము. కావున ఆ ప్రేమ హృదయములో ఉన్నచో ఎప్పుడో ఒకసారి బయటపడుతుంది. అల్లాహ్ తాలా భయము కొన్ని విషయాల నుండి ఆపును. ఈ ప్రేమ వల్ల మనం అతని ఆజ్ఞలను పాటించినచో తన దాసులను అమితంగా అభిమానించు అల్లాహ్ తాలా మనల్ని వృధా చేయడు. మనకు పశ్చత్తాప పడు అవకాశం ఇచ్చును. కాని నేను తెలిపినట్లు మానవుడు పూర్తిగా దైవభీతిని విడిచిపెట్టి కేవలం పాపంలోనే మునిగినచో ఖచ్చితంగా శిక్షపడుతుంది. అల్లాహ్ తాలా దయవలన మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించినాము. వారు జమాఅత్ సభ్యులకు ఎల్లప్పుడు దైవభక్తిని పొందాలని ఉపదేశించారు. మరియు దైవ భక్తిని పెంపొందించుకొనుట పట్ల దృష్టిని మరల్చు ఆధ్యాత్మిక వ్యవస్థను అల్లాహ్ తాలా మనకు ప్రసాధించినాడు. ఆ దైవ భక్తిని నిలుపు కొనుటకు, అభివృద్ధికై అల్లాహ్ తాలా మన కొరకు ప్రతి సంత్సరం రమజాన్ మాసాన్ని నియమించెను. మరియు దానిని పెంపొదించుకొను మార్గాలను తెలిపి ఫలవంతం చేసుకోమని శుభవార్త నిచ్చినాడు.

ఈ మాస శుభములతో లబ్ది పొందేందుకు మనలోని ప్రతి ఒక్కరు అల్లాహ్ దాసుడగుటకు ప్రయత్నించాలి. మన లోపాల వల్ల మన దుఆలను కొంత కాలం పక్కకు పెట్టినను, దయామయురాలైన తల్లి తన బిడ్డ సంస్కరణకై కొంత సమయం వరకు కోపముతో దూరమైనట్లగును. ఇందులో కఠిన కోపముండదు. కాని బిడ్డకు తల్లితో గల ప్రేమ వల్ల ఆమె వద్దకు వెళ్లినపుడు ఆమె తన ఛాతికి హత్తుకొనును. అంతకు ముందు కూడ ఆ బిడ్డ తన వద్దకు వస్తున్నాడా లేదా అని చాటుగా చూచును. కాని బాలుడు దగ్గరకు రాగానే కోపము దూరమగును. తల్లుల కంటే అధికంగా క్షమించు అల్లాహ్ నా దాసులు పశ్చాత్తాపడుచు ఎప్పుడు నా వైపు వస్తారా అని చూచును. వచ్చిన తర్వాత క్షమించును. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెల్పినారు. అల్లాహ్ పై ప్రమాణము! జనావాసము లేని కూడలిలో తన ఒంటెను పోగోట్టుకున్న వ్యక్తికి అది లభించినప్పుడు కలిగే ఆనందము కంటే ఎక్కువ తన దాసుడు పశ్చాత్తాప పడ్డప్పుడు అల్లాహ్‌కు ఆనందము కలుగును.

(సహీ బుఖారీ కితాబుద్దావాత్ బాబుత్తౌబహ్ – 6309)

ఈ రమజాన్ మాసము ఎందుకనగా! దాసుడు అల్లాహ్ తాలా ప్రేమను హృదయములో కలిగి ఉండి, సంవత్సరమంతా లోపాలకు, పొరపాట్లకు పాల్పడినను అతని పశ్చాత్తాపమును అల్లాహ్ తాలా స్వీకరించ వలెనను ఉద్దేశ్యముతో వచ్చినచో అల్లాహ్ తాలా పరుగెత్తి అతన్ని హత్తుకొనును. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెల్పినారు. ఎవరైన నాకు జానెడు సమీపమైనప్పుడు నేను గజము సమీపమవుతాను. అతడు నాకు ఒక చెయ్యి సమీపమైనప్పుడు నేను రెండు చేతులు సమీపమవుతాను. అతడు నా వైపు నడిచి వచ్చినచో అతని వైపు నేను పరుగెత్తుకు వస్తాను. (సహీ బుఖారీ కితాబుత్తౌహీద్ బాబ్ ఖౌలుల్లాహి తాలా వ యహ్ జరుకుముల్లాహ్ నఫ్సహు – హదీసు – నెం॥ 7405)

కావున తల్లుల కంటే గొప్ప దయామయుడైన అల్లాహ్ తాలా, పశ్చాత్తాపమును స్వీకరించుటకు. తన దాసునితో ఆనందాన్ని పొందేందుకు అనేక మార్గాలను సృష్టించాడు. దాసుడు వీటిలో లబ్ది పొందనిచో అది వాని దురదృష్టము, అతని కఠిన మనస్తత్వము అగును. అల్లాహ్ తాలా ప్రేమను ఈ ఉదాహరణలతో పోల్చబడినను వాస్తవానికి అల్లాహ్ తాలా ప్రేమ స్వరూపము ఈ ఉదాహరణల కంటే చాలా గొప్పది. అల్లాహ్ తాలా ఎంతటి ప్రేమానురాగముతో దాసుని వైపు చూచునో దానిని మనము వర్ణించలేము. ఇది హదీసులతోను స్పష్టమైయింది. ప్రేమను గూర్చి ఈ ఉదాహరణ ఇవ్వబడినను వాస్తవానికి ఇది ప్రేమ యొక్క ఘనతను చాటి చెప్పును. అయినను అల్లాహ్ తాలా ప్రేమ ఉదాహరణ ఈ ప్రాపంచిక ఉదాహరణల కంటే చాలా ఉన్నతమైనది. దానిని వర్ణించుట చాలా కష్టము మానవుడు నిస్సహాయుడు, అల్పజ్ఞాని. అల్లాహ్ తాలా అత్యోన్నతుడు మనము తమ వంటి దాసుల హృదయాలను కూడ ఎరుగము మనము బాహ్య ఆచరణను చూసే ఒక అభిప్రాయానికి వస్తాము కాని ఎవరి హృదయములో ఎవరి పట్ల ఎంత ప్రేమాభిమానం కలదో వర్ణించుట, తెలుసుకొనుట చాలా కష్టము.

అల్లాహ్ తాలా ప్రేమ స్థాయిని అర్థం చేసుకొను శక్తి మానవునిలో ఎంత ఉంటుందని వివరిస్తు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర.జి) ఇట్లు తెలిపిరి. అల్లాహ్ తాలా కార్యములనే అర్థము చేసుకోలేని మనము ఆయన ప్రేమ స్థాయిని, భౌతిక విషయాలను ఎలా అర్థం చేసుకోగలం ? నేను తెల్పినట్లు ఆయన ప్రేమ స్థాయిని పరిమితం చేయుట చాలా కష్టము. అయినను కొన్ని ఉదాహరణల ద్వారా దాని వివరణకు సమీపంగా చేరుటకు కృషి జరుగును.

ఈ ప్రేమను గూర్చి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచించిన మరో ఉదాహరణ నేను ప్రవేశ పెట్టెదను. బదర్ యుద్దములో శత్రువు ఓటమి చెందినప్పుడు సుమారు యుద్దము ముగిసిపోయెను. ఆ గొప్ప గొప్ప వీర సైనికులు తమ గుర్రాలపై కూర్చుని వాటిని కొరడాలతో కొట్టుచు యుద్ద భూమి నుండి పారిపోవుటకు, ముస్లిం సైన్యము నుండి తప్పించు కొనుటకు ప్రయత్నించుచుండిరి. అప్పుడు ఒక మహిళ భీకర యుద్ద భూమిలో నిర్భయంగా తిరుగుచుండెను. ఆమె తనలో ఒక ఉద్రేకము, ఆవేదనను కలిగి యుండెను. ఒక సారి ఒక బాలున్ని ఎత్తుకొనగా, మరోసారి మరో బాలున్ని ఎత్తుకొనుచుండెను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ మహిళను చూసి ఆమె కొడుకు తప్పిపోయినాడు. ఆమె అతన్ని వెతుకుతున్నదని అన్నారు. తల్లి ప్రేమ వల్ల ఇది యుద్ద భూమి, ఇక్కడ అల్లకల్లోలము ఏర్పడిందనే భయుము అమెకు లేదు. ఆ మహిళ అదే విధంగా మైమరచి తిరుగుతూ ఏ బాలున్ని చూచినా తన ఛాతికి హత్తుకొనుచుండెను. కాని గమనించి చూచి తన బాలుడు కాదని తెలిసినప్పుడు విడిచి పెట్టేది. చివరకు ఆమె బాలుడు ఆమెకు లభించినాడు. అతనిని ఛాతికి హత్తుకుంది, గట్టిగా పట్టుకొని ముద్దాడి అక్కడే నిర్భయంగా కూర్చొనెను. ఇది యుద్ధ భూమి అన్న చింత, ఇక్కడ ప్రతి చోట శవాలు పడి యున్నాయన్న భావన మరియు యుద్ధము ఇంకా పూర్తి కాలేదు. తనకు ఎద్దైనా ఇబ్బంది కలుగ వచ్చుననే చింతన ఆమెకు లేకుండెను. కాని అంతకు ముందు బాలున్ని వెతుకుచు ఎంత కలత, ఆందోళన, బాధ వ్యక్తపరచుచుండెను. కాని తన బాలుడు దోరకగానే సంతృప్తితో కూర్చుండి పోయిందని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపినారు. అలాగే తన దాసులతోనూ అల్లాహ్ తాలా ప్రేమ కూడ ఇలాగే ఉంటుందని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపినారు. వాస్తవానికి అతడు అంతకంటే ఎక్కువగా ప్రేమించును. ఒక దాసుడు తన పాపముల, తప్పిదముల వల్ల అల్లాహ్ తాలాను కోల్పోయినప్పుడు తన బాలున్ని కోల్పోయిన ఆ మహిళ వలె దుఃఖము కలుగును. అనంతరం తన దాసుడు పశ్చాత్తాప పడి తిరిగి వచ్చినప్పుడు తన బాలుడు దొరకనప్పుడు ఆ మహిళకు కలిగిన ఆనందము కంటే ఎక్కువ ఆనందపడును. మనము కూడ అల్లాహ్ తాలా క్షమాపణ పొందేందుకు సిద్ధమై అతని వద్దకు వెళ్లినప్పుడు అతడు కూడ మనల్ని క్షమించుటకు సిద్ధంగా ఉంటాడు. మనము అతని వద్దకు ఎప్పుడు వస్తామని చూస్తున్నాడు. మనము ఆలస్యం చేస్తున్నాము. ఎవరైతె పశ్చాత్తాప పడుతూ ఆల్లాహ్ తాలా ఆస్థానానికి వెళ్ళునో తన పాపములకు క్షమాపణ కోరుకొనునో అల్లాహ్ తాలా క్షమాగుణం అతన్ని క్షమిస్తుంది.

ఇదే అంశాన్ని గూర్చి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర.జి) మరో ముఖ్య విషయాన్ని తెల్పినారు అల్లాహ్ క్షమాపణ మానవుని పాపములను కప్పిపుచ్చుటయే కాక ఆయా పాపము స్వయంగా మర్చిపోయి ఇతరులను కూడ మరిపింపచేస్తుంది. అందు చేతనే అల్లాహ్ నామము సాతిర్ కాకుండా సత్తార్ అయినది. సర్వాన్ని కప్పివుంచు దానినే సత్తార్ అంటారు. ప్రపంచం కేవలం సాతిర్ మాత్రమే కాగలదు అనగా ఎవరిదైన ఏదైన తప్పు తెలసినచో దానిని ఇతరులకు చెప్పక దాచి పెట్టును. కాని ఇతరుల మేధస్సు నుండి తమరి తప్పులను తొలగించ లేరు కాని సర్వ గుణముల సముదాయుడైన అల్లాహ్ తాలా నేను సాతిర్‌ను కాను సత్తార్‌ను అని తెలిపినాడు. అనగా కేవలం దాసుల పాపాలను క్షమించుటయే కాదు వాటిని ప్రజల జ్ఞాపిక నుండి తొలగిస్తాను. తద్వారా ఎవరు, ఏ తప్పు చేసినారో వారికి గుర్తుండదు. అల్లాహ్ తాలా సత్తార్ (క్షమాగుణ ప్రపూర్ణుడు) కానిచో పాపాత్ములకు స్వర్గములోను శాంతి లభించేది కాదు. ఎందుకనగా వారు ఎవరిని చూసిన వీరికి నా తప్పులు తెలుసునని అనుకునేవారు.

అల్లాహ్ తాలా సత్తార్ అయియున్నాడు. అతడు ఇట్లు తెల్పినాడు. నేను ప్రజల తప్పులను క్షమించుటయేకాక వారి జ్ఞప్తి నుండి వాటిని మరిపించు శక్తి కలవాడను. అల్లాహ్ తాలా ఎవరి తప్పులనైతె క్షమించునో వారి తప్పులను ఇతరులతో మరిపింప చేయును. కావున అటు వంటి వారిని ప్రజలు ఎల్లప్పుడు పవిత్రునిగా, సత్‌పురుషునిగానే భావిస్తారు. మన అల్లాహ్ తప్పులను కప్పి ఉంచి, పాపాలను క్షమించువాడు. అతడు మనలను క్షమించుటయే కాక మనము కోల్పోయిన గౌరవాన్ని కూడ మరల ఇప్పించ గలడు ప్రాపంచిక గౌరవాన్ని నిలుపును. (మాఖుజ్ అజ్ ఖుత్బాతె మహ్‌మూద్ సంపుటి 18 పేజీలు 513 నుండి 515 వరకు)

మన దేవుడు ఇంతటి ప్రియమైన దేవుడు అయినప్పుడు ఏ త్యాగము చేసినను మనము అతని వద్ధకు వెళ్లవలసిన అవసరం ఉన్నది. అతని దాసులం కావలసిన అవసరం ఉన్నది. ఈ పవిత్ర మాసములో లోపాలను కప్పిపుచ్చు, తప్పులను క్షమించు అల్లాహ్ తాలా వైపు పరుగెత్త వలసిన అవసరం ఉన్నది. అతని ముందు మొకరిల్లుటకు పూర్తి కృషి చేయవలసిన అవసరమున్నది. షైతాన్ ప్రతి కోణములో నిలిచి మనలను బంధించు ప్రయత్నంలో యున్నాడు. కావున అతన్ని ఎదురిస్తూ, అల్లాహ్ తాలా ఆశ్రయాన్ని పొందుతూ, వాని దాడి నుండి సురక్షితంగా ఉంటూ వానిని విఫలం చేయాలి. అప్పుడే మనము రమజాన్‌తో నిజమైన ప్రయోజనాన్ని పొందగలము. నేను తెలిపినట్లు ఇందులోనే మన స్వప్రయేజనాలు మరియు జమాఅత్ ప్రయేజనాలు కలవు. జమాఅత్ అభ్యున్నత, సంస్కరణ, వైపే భక్తి మరియు సత్కార్యాములే జమాఅత్ అభివృద్ధికి మూలము. అల్లాహ్ తాలా సామిప్యాన్ని ఎంతగా మనము పొందగలిగితే అంతగానే అతని అనుగ్రహములను పొందతూ జమాఅత్ అభివృద్ధిలో భాగస్వాములము కాగలము.

నా అభివృద్ధి, విజయాలు దుఆల ద్వారానే కలుగునని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పినారని మనకు తెలుసు. కావున ఈ దుఆల రోజులలో పూర్తి ప్రయోజనాన్ని పోందుతూ అల్లాహ్ తాలా ముందు జమాఅత్ అభివృద్ధికై అత్యధికంగా మోకరిల్లాలి. మనము మన దుఆలను తమ వరకే, లేదా మన బంధువుల వరకే పరిమితం చేయకుండా విశాల దృక్పధంతో చేయవలసిన అవసరం ఉన్నది. అప్పుడే మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జమాఅత్‌లో చేరిన హక్కును నేర వేర్చగలము. మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జమాఅత్‌లో చేరు భాగ్యాన్ని ప్రసాదించి, అల్లాహ్ తాలా మన పై చేసిన ఉపకారానికి కృతజ్ఞత తెలిపిన వారమగుతాము. జమాఅత్‌లో చేరగానే బైఅత్ చేయగానే మన బాధ్యత తీరిపోలేదు. అహ్మదీ అగుట మాత్రమే సరిపోదు. జమాత్‌లో చేరుట ద్వారా అల్లాహ్ తాలా మనపై ఒక గొప్ప బాధ్యతను మోపినాడు. అదేమనగా! హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దుఆల వైపు మన దృష్టిని మరల్చి, తద్వారానే మనము జమాత్ ప్రగతిలో సహాయకులం కాగలము. మనము బలహీనులము, నిస్సహాయులము, మా తప్పిదాలను, అసమర్థతలను ఒప్పుకొంటున్నాము. అయినను అల్లాహ్ తాలా మనపై ఒక మహోన్నతమైన బాధ్యత మెపినాడు అది అల్లాహ్ అనుగ్రహం లేనిదే సాధ్యము కాదు. కావున మనము దుఆల పట్ల చాలా శ్రద్ధ చూపాలి.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అన్‌హు ఇదే అంశాన్ని గూర్చి మరొక చోట చాలా గొప్పగా తెల్పిరి. ఒక వేళ వాస్తవంగానే బలహీనులము, నిస్సహాయులము అయినచో మరియు మనకు అప్పగించబడిన కార్యము కూడా అత్యంత ముఖ్యమైనది, కష్టమైనది అయినచో సమస్య ఏమిటనగా అటువంటి కార్యాన్ని మనము ఎలా పూర్తి చేయగలము. ఒకవైపు ఆ కార్యము కూడా పరిపూర్ణతకై చాలా శక్తిని

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ వార పత్రిక
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516 ખાદિયાન્
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 5. Thursday, 23 APR 2020 Issue No. 17.

MANAGER
NAWAB AHMAD
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

కోరుకుంటున్నది మరో వైపు మనం బలహీనులం, నిస్సహాయులుగా యున్నాము. కావున మనము ఈ రెండు విషయాలలో ఒక దానిని అంగీకరించవలసి వస్తుంది. లేదా మన రెండు ప్రకటనలలో ఒకటి తప్పని అంగీకరించవలసి వచ్చును. లేదా మనము బలహీనులము అనే ప్రకటన అవాస్తవగును మనము అంతటి వినయులము కాదు లేదా మనకు అప్పగించబడిన కార్యము కష్టమైనదను ప్రకటన అవాస్తవమగును లేదా ఇవి రెండూ సరియైనవే అయినచో అల్లాహ్ తాలా మన కృషియే కాకుండా మరి ఏదైనా విధానాన్ని నెలకొల్పినాడని అంగీకరించవలసి వచ్చును.

ఇవి అల్లాహ్ వాక్కులు. మనకు అప్పగించబడిన కార్యము ఖచ్చితంగా పూర్తి అగునని వాగ్దానం కలదు. మరియు అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను పంపిన లక్ష్యము నెరవేరవలెను, ఖచ్చితంగా నెరవేర్చును. ఇస్లాం అహ్మదియ్యత్ ప్రపంచంముపై విజయం సాధించునని అనుటలో నాకు ఎలాంటి సందేహం లేదు. కావున దానిని పొందుటకు అల్లాహ్ తాలా మనకు దుఆలు చేయుటను నేర్పినాడు. ఆ దుఆ ఏమనగా! ఓ అల్లాహ్ మా కృషియే లక్ష్యమును నేరవేర్చదు. మేము బలహీనులము. నిస్సహాయులము. కార్యము చాలా గొప్పది. కేవలం మా కృషియే దానిని పూర్తి చేయలేదు. అయితే నీ ఆజ్ఞ ప్రకారం మేము ఏ త్యాగానికైనా సిద్ధంగా ఉన్నాము. ఆ కార్యములు సాధ్యమగుటకే నీ అనుగ్రహం ద్వారా రహస్య మార్గాలను బహిర్గతం చేసి ఏ లక్ష్యముకైతె నీవు వాటిని నియమించినావో అందుకు మాకు సహయంగా నిలుపుము వాస్తంగా మనకు అల్లాహ్ తాలా భౌతిక విధానాన్ని తెల్పినాడు కాని ప్రపంచాన్ని జయించు విధానం మరొకటి కలదు. కాని ఈ విజయాలను పొందేందుకు మన హృదయంలో ఒక కలత, చింత ఖచ్చితంగా ఉండాలి. ఆ కలత మన హృదయాలలో నుండి వ్యక్తం కావాలి.

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం బదర్ యుద్ధములో రాళ్ళను విసిరిన ఉదాహరణనే హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అన్హు ఉదాహరించినారు. దీనినే అల్లాహ్ తాలా ఇట్లు తెలిపెను مَا رَمَيۡتَ اِذۡ رَمَيۡتَ وَلٰكِنَّ اللّٰهَ رَمٰى (అధ్యాయము అల్ అన్ఫాల్ : సూక్తి: 18) నీవు రాళ్ళు విసిరినది నీవు కాదు. వాస్తంగా అల్లాహ్ తాలా రాళ్ళను విసిరినాడు. నీవు విసిరిన రాళ్ళు కొద్ది దూరంలోనే పడ్డాయి. కాని అల్లాహ్ తాలా ఇట్లు తెలిపెను ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చేయి ఎత్తి రాళ్ళు విసరగానే మేము సుడిగాలుల్ని పంపినందువల్ల అది కోట్ల కొద్ది, మిలియన్ల కొద్ది అవిశ్వాసులు కళ్ళలో కుమ్మరించింది. ఫలితంగా వారు చూడలేక పోయిరి, దాడి చేయలేక పోయిరి. వాస్తవంగా ఆ పిడికిలి రాళ్ళలోనే అల్లాహ్ ప్రకృతి శక్తి కలదు. కావున మన పరిస్థితి బదర్ యుద్ధములో ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం విసిరిన పిడికెడు రాళ్ళ వంటిదే. ఆcహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం విసిరిన రాళ్ళే అవిశ్వాసులను గ్రుడ్డి వారిగా చేయలేదు. కాని అల్లాహ్ తాలా సుడిగాలి రూపంలో విసిరిన రాళ్ళు వారిని గ్రుడ్డి వారిగా చేశాయి.

కావున మన కంటే గొప్ప శక్తి ఏదో ఈ ఘన కార్యాన్ని చేస్తున్నదని. దీనికి ఉత్తమ ఫలితాన్నిస్తుందని మనం అంగీకరించాలి. ఈ ఉత్తమ ఫలితానికై, ఇస్లాంను ఇతర ధర్మాల పై విజేతగా నిలుపుటకై మరో రకమైన సాధనాలు సృష్టించబడ్డాయని మనం అంగీకరించాలి. ప్రపంచముపై ఇస్లాంను జయింపచేయు ప్రాకరణము, ఆయుధము ఏమనగా! అల్లాహ్ తాలా అనుగ్రహన్ని ఆకర్షించుకొను సాధనాలు దుఆలు. ఇవి అల్లాహ్ తాలా అనుగ్రహం తోనే అసాధ్యమైన కార్యాలను కూడ సుసాధ్యం చేస్తాయి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెలిపినట్లు ! ఈ సాధనమే ప్రపంచమంతయు జయింప చేస్తుంది.

అల్లాహ్ తాలా ఈ దుఆల రోజులను మనకై సమకూర్చినాడు. అతను ఇస్లాం, అహ్మదియ్యత్ విజయానికి త్వరగా అవకాశాలను సమకూర్చమని నిరంతరం దుఆలు చేయాలన్న విషయాన్ని విస్మరించ కూడదు. మనము ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పిడికెడు రాళ్ళము కావాలి. అల్లాహ్ తాలా వాటి సహాయానికై కోట్ల కొలది రాళ్లను విసిరి అవిశ్వాసులను ఓడించినాడు. అల్లాహ్ తాలా మన బలహీనతలను దూరం చేసి, మన తప్పిదాలను, అలసత్వాన్ని దాచి పెట్టి కేవలం తన అనుగ్రహంతోనే మన లక్ష్యాన్ని చేరుకొనె సామాగ్రిని సృష్టించు గాకా! మన బలహీనత, అలసత్వం వల్ల అల్లాహ్ తాలా ఘనత మరుగున పడరాదు. మన అలసత్వం ఇతరులను ఆనందపెట్టునదై ఉండరాదు. అల్లాహ్ తాలా స్వయంగా తన అనుగ్రహం ఘనత గౌరవ ప్రదర్శనకై మన బలహీన హస్తాలకు శక్తినిచ్చు గాక!

(మాఖూజ్ అజ్ ఖుత్బాత్ మహ్మూద్ – సం॥ 18–509–11)

కావున దుఆల వైపు మనము అధిక శ్రద్ధ వహించవలసిన అవసరమున్నది. మనము బలహీనులము, శక్తిహీనులము, కాని పని అధికముగా ఉన్నది. ఈ రోజులలో చాలా ఎక్కువ దుఆలు చేయవలెను. తమ కొరకు కూడా, ఒకరు మరొకరి కొరకు కూడ, జమాఅత్ అభివృద్ధి కొరకు కూడ. శత్రువు అసఫలము, ఓటమి కొరకు కూడ. అల్లాహ్ తాలా వైభవము, గొప్పతనము బహిర్గతమగుటకు కూడ, ప్రపంచము నేడు దైవ ఉనికిని నిరాకరించుచు పోవుచున్నది. అల్లాహ్ తాలాను గుర్తించును గాక! అల్లాహ్ తాలా మన పాపములను, బలహీనతలను క్షమించుగాక! (ఆమీన్)

☼☼☼

**ఉపదేశము : హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం**

**“ మీరు నా ఈ మాటలను బహుశ ఎక్కడా విను భాగ్యము లేని ఒక వ్యక్తి వాగ్మూలాలుగా భావించి, ఆదర్శప్రాయముగా నిలుచునట్లుగా వాటిని ఆచరించుము......... ఒకవేళ మీరు ఇలా నడుచుకోలేక పోవుచున్నచో, ఆచరించలేక పోవుచున్నచో ఈ జమాఅత్‌లో చేరడం వెనుక ఉన్న మీ ఉద్ధేశం ఏమిటో నాకు తెల్పండి?. నేను చాటు మాటు మార్పును ఆశించడం లేదు. బహిర్గతమైన మార్పును ఆశిస్తున్నాను.” (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 125)**

**SUFI AHMAD** Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz